# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 2, 2012

పదహారవ సమావేశము, సంపుటము III, నంబరు. 13

ఖరనామ సం. ఫాల్గుణ శు. 9

**FRIDAY, THE 2ND MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME III, NO.13**

**12 PHALGUN, 1933 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

శ్రీ టి.బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గాప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

**మార్షల్** : శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** : శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**శుక్ర వారం, మార్చి 02, 2012**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

2. వాయిదా తీర్మానాల తిరస్కరణ.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, మార్చి 2 వ తేది, శుక్రవారం**

**పదహారవ సమావేశపు పదమూడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

(The House assembled at 10.02 a.m. The Hon'ble Deputy Chairman in the Chair)

MR. DEPUTY CHAIRMAN: All the three adjournment motion notices have been disallowed.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu regarding the need to discuss on the cut imposed on the subsidy on fertilizers so as to control the prices of fertilizers, has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss on the subsidy on fertilizers so as to control the prices of fertilizers, has been disallowed.

The third adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding the need to discuss about the diversion of S.C. & S.T. Sub-Plan Funds and working of Nodal Agency, has been disallowed.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, నారదాసు లక్ష్మణరావు తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అలాగే, రెండు నిమిషాలు మాట్లాడండి.

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, అసలే వ్యవసాయం భారమైపోతున్నటువంటి ఈ పరిస్థితుల్లో, రైతు కుదేలవుతున్న ఈ పరిస్థితుల్లో ఎరువుల ధరలపై సబ్సిడీని ఎత్తి వేయడం వల్ల రైతులపై చాలా భారం పడే పరిస్థితి కనపడుతోంది. ప్రధానంగా, ప్రపంచ మార్కెట్‌లో ఎరువుల ముడి సరుకులు తగ్గాయని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై ఇచ్చే సబ్సిడీని దాదాపు 33శాతం తగ్గించడం వల్ల వేలాది కోట్ల రూపాయలు రైతులపై భారం పడే పరిస్థితి కనపడుతోంది. దీనివల్ల అక్కడేదో ముడిసరుకుల ధరలు తగ్గాయని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని తగ్గించడమనేది సబబుగా లేదు. కాని, రేపు మరల ధరలు పెరిగాయంటే ఇంకా పెద్ద భారం రైతులపై పడుతుంది. కాబట్టి తగ్గించినటువంటి సబ్సిడీ భారాన్ని ప్రభుత్వమే భరించి రైతులపై భారం పడకుండా రైతాంగాన్ని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని

తెలియజేస్తున్నాను. ఇటువంటి పరిస్థితిల్లో మేము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీస్‌ను అర్జంట్‌గా స్వీకరించి చర్చకు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గాయి. అక్కడ తగ్గినప్పుడు ఇక్కడ కూడా ధరలు తగ్గించాలి. ధరలు పెరుగుతున్నప్పుడేమో ధరలు పెరుగుతున్నాయని ఎరువుల ధరలు పెంచేశారు. 2010-11వ సంవత్సరంలో రూ.486లున్న 50 కిలోల డి.ఏ.పి ధరను రూ.956 దాకా పెంచారు. ఆ విధంగా అప్పుడు ధరలు పెరిగాయని ఇక్కడ ధరలు పెంచేశారు. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గాయి. ధరలు తగ్గితే ఇక్కడ కూడా తగ్గించాలని కాని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీని ఇవ్వకుండా ఎత్తివేస్తున్నారు. ఆ రాయితీని ఎత్తివేయడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 10,000కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. చాలా కాలం నుండి రాయితీలను ఎత్తి వేస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ పిడుగు ఎప్పుడు పడుతుందో అని అనుకుంటున్నాం. ఇప్పుడు వచ్చిన ఈ అవకాశాన్ని ఆధారంగా చేసుకొని రాయితీల ఎత్తివేత విధానానికి కేంద్ర ప్రభుత్వం అంకురార్పణ పలుకుతుంది. దీని వల్ల రైతాంగం మీద భారం పడే ప్రమాదం ఉంది. రేపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ముడిసరుకుల ధరలు పెరిగితే కంపెనీ వాళ్లు మరల ధరలు పెంచుతారు అధ్యక్షా. అప్పుడు కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తుందా? రాయితీలు ఎత్తివేసే విధానానికి అంకురార్పణ జరిగిన తరువాత ఇది ప్రమాదకరమైన నిర్ణయం. ఇది విధానపరమైన నిర్ణయం కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాయితీలను ఎత్తివేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలి. ఆ విధంగా ఉపసంహరించుకోకపోతే రానున్న కాలంలో రైతులు మరింత పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకొనే ప్రమాదం పొంచి ఉంది. ఇది చాలా తీవ్రమైన విషయం కాబట్టి ఈ విషయంపై చర్చించడానికి అవకాశం కల్పించాలని తమరి ద్వారా కోరుతున్నాము. ఈ అంశం మొత్తం రైతాంగానికి సంబంధించిన అంశం. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరొకప్రక్క కరవు, కరెంట్ కోత, ఎరువుల మీద మోత. ఇది చాలా తీవ్రమైన పరిస్థితి కాబట్టి దీనిపై సభలో చర్చించడం మంచిది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః రూల్ 70 క్రింద ఇవ్వండి. పరిశీలిద్దాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, చాలా ఇచ్చాం. రూల్ 70 క్రింద వచ్చే పరిస్థితి కనపడటం లేదు.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ( మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 16 శాతం సబ్-ప్లాన్ నిధులను మంజూరు చేస్తుంది. కాని, దానిని వారి యొక్క ప్రాథమిక అవసరాలకు ఉపయోగించడం లేదు. ఈ 16 శాతం నిధులను ఆయా సంబంధిత శాఖలకు

చెల్లించడం ద్వారా ఆ శాఖలు నిర్దేశించిన అవసరాలకు వినియోగించకుండా వేరే ఇతర పనులకు వినియోగించడం జరుగుతోంది. ఈ కేటాయించిన 16 శాతం సబ్-ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీలకు చెల్లించేటట్లు ఉంటే, ఆ నోడల్ ఏజెన్సీలు ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి, వారి అవసరాలను తీర్చే విధంగా ఉపయోగించే అవకాశం ఉంటుంది. ఇప్పుడు నోడల్ ఏజెన్సీలను నీరు గార్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధులను అవుటర్ రింగ్ నిర్మాణ పనులకు, హుస్సేన్‌సాగర్‌లో పూడిక తీసివేత మొదలైన ఇతర పనులకు వినియోగిస్తున్నారు కాబట్టి ఎస్సీ, ఎస్టీల సబ్-ప్లాన్ నిధులను నోడల్ ఏజెన్సీలకు చెల్లించినట్లయితే ఆ నోడల్ ఏజెన్సీలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కృషి చేయడానికి అవకాశం ఉంటుంది కనుక ప్రభుత్వం ఈ విషయం మీద ప్రత్యేక చర్చకు అనుమతించాల్సిందిగా కోరుతున్నాను. ఇప్పటికే రూ.16వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ నిధులను ఇతర పనులకు కేటాయించడం జరిగింది. దీని వల్ల ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి వెనుకబడిపోతుంది. ఈ బడ్జెట్‌లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం పెద్దగా నిధులు కేటాయించలేదు. ప్రత్యేకంగా ఈ సబ్-ప్లాన్ నిధులు కేటాయిస్తే వాళ్లు అభివృద్ధి చెందుతారని అనుకుంటే వీటిని కూడా మరల ప్లాన్ నిధులకు మళ్ళించడం వల్ల అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : లక్ష్మణరావు గారూ, రూల్ 70 క్రింద ఇవ్వండి.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : ఇచ్చాం అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఇస్తే మాట్లాదాం. Now, Question Hour. మొదటి ప్రశ్నను చివరకు తీసుకుందాం. 2nd Question i.e. 6290 is postposned. Now 3rd Question i.e. Question No.5866.

**విద్యార్థినులకు టి.టి.డి. వారు పాఠ్య పుస్తకాలను సరఫరా చేయుట**

ప్రశ్న నెం. 5866 (103)

సర్వశ్రీ కనుకుల జనార్థన్ రెడ్డి, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు 2010-2011 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని విద్యార్థినులందరికీ పాఠ్య పుస్తకాలను సరఫరా చేయడానికి ఆమోదించి, రూ.4.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, విద్యా సంవత్సరం చివరిలో సదరు మొత్తాన్ని విడుదల చేయడానికి గల కారణాలేమిటి?

**సమాధానం**

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ సి.రామచంద్రయ్య )

అ) అవునండీ. రూ.4,14,54,614/-ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ఆ) 01-04-2011తేదీన బిల్లులు, సంబంధిత ఇన్‌వాయిస్‌లు అందాయి. పరిపాలనా కార్య విధానాన్ని తగువిధంగా అనుసరించిన తరువాత 10-05-2011 తేదీన నిధులను విడుదల చేయడమయింది.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) ః అధ్యక్షా, టిటిడీ దేవస్థానం నుంచి పేద పిల్లలకు పాఠ్య పుస్తకాలను సరఫరా చేయాలనే పథకం స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు మొదలైంది. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కిరణ్ కిమార్ రెడ్డి గారు కూడా పేద పిల్లలకు ఈ కార్యక్రమం అందాలని చెప్పి చేస్తున్నందుకు చాలా సంతోషం. ఈ ఉచిత పాఠ్య పుస్తకాలను ఏ తరగతి నుండి ఏ తరగతి వరకు ఇస్తున్నారని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. అదే కాకుండా, మాకున్న సమాచారం ప్రకారం.. ఉచిత పాఠ్య పుస్తకాలను ఇంటర్మీడియట్ వరకు మాత్రమే ఇస్తున్నారని తెలిసింది. అది వాస్తవమేనా? మరొకటి, దీనిని ఆడపిల్లలకే ఇస్తున్నామంటున్నారు. పేద పిల్లలలో ఆడిపిల్లలే కాకుండా మగ పిల్లలు కూడా ఉన్నారు. రాష్ట్రంలోని పేద పిల్లలలో మగ పిల్లలు కూడా ఉన్నారు కాబట్టి వాళ్లకు కూడా ఈ సౌకర్యం విస్తరించే ప్రతిపాదన ఏమైనా ఉందా? మరొకటి, ఈ పథకం 2010 వ సంవత్సరంలో ప్రారంభమైంది. దేవస్థానం దగ్గర డబ్బుకు కొదవ లేదు. అయినా, రెండు సంవత్సరాల నుండి ఇంత ఆలస్యం ఎందుకు చేస్తున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇదే కాకుండా, పేద ప్రజల పిల్లలకు ఇచ్చే ఈ సౌకర్యం ఇంటర్మీడియట్ వరకే కాకుండా తరువాత డిగ్రీ, పీ.జీ వంటి పై చదువులు చదివే వారికి కూడా ఈ సౌకర్యాన్ని కల్పిస్తే బాగుంటుందని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలకు చెందిన బాలికలకు ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నామనీ, అందునా, ఇంటర్మీడియట్ విద్య వరకు కల్పిస్తున్నామనే మాటను చెపుతున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలు అని అన్నప్పుడు దానిలో మరల బాలురు, బాలికలనే విచక్షణ ఎందుకు? బాలబాలికలిద్దరికీ కూడా ఈ సౌకర్యాన్ని కల్పిస్తే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చే ఒక సౌకర్యంగా అందరూ భావించే అవకాశం ఉంది. దానిలో కొంచెం మార్పు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం చేసే అనేక మంచి కార్యక్రమాలలో ఇదొక మంచి కార్యక్రమంగా భావిస్తూ, విద్యార్ధుల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ఆడపిల్లల కెరీర్‌ను దృష్టిలో పెట్టుకొని దేవస్థానం బహుశా ఈ నిర్ణయం తీసుకొని ఉండవచ్చు. దీనిని ఆహ్వానిస్తూనే, విద్యా సంవత్సరం కొంత ఆలస్యం కాకుండా చూడాలని కోరుతున్నాను. తోటి సహచర సభ్యులు చెప్పినట్లుగా, దారిద్ర్య రేఖకు దిగువన నివసించే కుటుంబాలకు చెందిన బాలురకు కూడా అవకాశం ఉంటే ఈ సౌకర్యాన్ని కన్సిడర్ చేయాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఇదొక మంచి కార్యక్రమని ఆహ్వానిస్తూ, అభినందిస్తూ, టిటిడీ వారు చేస్తున్న అనేక మంచి కార్యక్రమాలలో తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో మొదటిసారి ప్రవేశపెట్టినటువంటి స్కీం ఇది. అవకాశం ఉంటే, బడ్జెట్‌ను ఇంకా పెంచి ఇంటర్మీడియట్ వరకే కాకుండా వృత్తి విద్యా కోర్సులకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరించేదానికి పరిశీలించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః అధ్యక్షా, ఈ ప్రోగ్రాం గురించి మేము తిరుమలలో రెవ్యూ చేయడం కూడా జరిగింది. హైస్కూల్ స్థాయి వరకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్య పుస్తకాలను సరఫరా చేస్తుంది. కాబట్టి అమ్మాయిలకు, అబ్బాయిలకు హైస్కూల్ స్థాయి వరకు చదువుతున్న వారికి ఇది ఇంప్లిమెంట్ కావడం లేదు. వాళ్లకు ఈ అవసరమే లేదు. ప్లస్2 వాళ్లకు మాత్రమే ఇది ఇంప్లిమెంట్ అవుతుంది. ప్లస్2 వాళ్లకు మాత్రమే ఇది అవసరం. ఆ తరువాత కూడా అవసరమని చెప్పిన తోటి సహచర సభ్యుల అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అయితే, ఇందులో జరుగుతున్న పెద్ద సమస్య ఏమిటంటే.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంత మంది పిల్లలు చేరారు అనే సమాచారం టిటిడీకి వచ్చి, వాళ్లు నిధులు విడుదల చేసి, పుస్తకాలు పిల్లలకు అందేటప్పటికి పుణ్య కాలం కాస్తా పూర్తయిపోతుంది. దీనికి భిన్నంగా, ప్రతి కాలేజీకి ఇంత అమౌంట్ అని లేక ఇన్ని పుస్తకాలు అని చెప్పి ముందుగానే సరఫరా చేస్తే తప్ప ఉపయోగం ఉండదు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు జరిగి, అన్ని కాలేజీల నుండి సమాచారం వచ్చి, దానిలో మరల అమ్మాయిలు ఎంత మంది తేల్చిన తరువాత బడ్జెట్‌ను రిలీజ్ చేసి, ఆ బడ్జెట్‌తో పుస్తకాలు కొని, ఆ పుస్తకాలను మరల కాలేజీలకు సరఫరా చేసి, మరల వాళ్లు పిల్లలకు ఆ పుస్తకాలను చేర్చేటప్పటికి మొదటి సంవత్సరం పరీక్షలు కాస్తా పూర్తయిపోతున్నాయి. రెండవ సంవత్సరం పిల్లలకు సంబంధించి ఈ సమస్య ఉండనక్కరలేదు. ఎందుకంటే ఆటోమేటిక్‌గా వాళ్లు రెండవ సంవత్సరంలోకి అప్‌గ్రేడ్ అవుతారు కాబట్టి రెండవ సంవత్సరానికి ఆలస్యం ఉండనక్కర లేదు. దీనిని కూడా మంత్రి గారిని పరిశీలించమని కోరుతున్నాను. వేరే మెకానిజం పెట్టుకోకపోతే దీనిని ఎప్పటికీ మార్చలేము. అప్పుడు పుస్తకాలు ఎప్పటికీ ఇన్‌టైంలో అందని పరిస్థితి ఉంటుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, తిరుపతి, తిరుమల దేవస్థానం నుండి ఉచిత పాఠ్య పుస్తకాలు ఇవ్వడమనేది హర్షదాయకం. అదే విధంగా, జిల్లాకు ఒక వంద మంది పేద విద్యార్థులను ఎంచుకొని ఉచితంగా ఉన్నత చదువుల వరకు చదువు చెప్పించే బాధ్యత టిటిడీ తీసుకోవడానికి సిద్దంగా ఉందా? తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ( కడప ) : అధ్యక్షా, ఈ స్కీమ్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుతము ఇది స్కూలు విద్యార్థులకు వర్తించదు. గవర్నమెంటు మరియు ప్రయివేట్, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలలో చదివే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న విద్యార్థులకు మాత్రమే ఈ పుస్తకాలను ఉచితంగా ఇవ్వడం జరుగుచున్నది. 'పద్మావతి అమ్మవారి పుస్తక ప్రసాదం' అనే పథకం క్రింద ఇది అమలవుతుంది. మొట్టమొదటి సారిగా 2008-09లో ఈ పథకాన్ని కన్సీవ్ చేశారు. అప్పుడు దీనిని శాశ్వత పథకంగా అనుకోలేదు. ప్రతి సంవత్సరం బోర్డు అప్రూవ్ తీసుకొంటుంది. Board has to pass a resolution, which has to be sent to the Government. ఈ ప్రక్రియలో బ్యూరోక్రాటిక్ డిలే జరుగుతున్నమాట వాస్తవం. అందువల్ల, a decision has to be taken that it should be continued and it should be streamlined. ఇంకా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరంవుంది. ఇది చాలా మంచి పథకం. గౌరవ సభ్యులు దీనిని మిగతా క్లాసెస్‌కు కూడా విస్తరించాలని చెప్పారు. ఈ పథకం కింద ప్రస్తుతం దాదాపు నాలుగు కోట్ల రూపాయల పైచెలుకు ఖర్చుపెడుతున్నారు. దేవస్థానం ఎడ్యుకేషన్ సెక్టార్‌లో చాలా ఖర్చుపెడుతుంది. ఈ పథకం క్రింద 2010-11 సంవత్సరములో రూ.82 కోట్లు ఖర్చుపెట్టారు. 2011-12లో దాదాపు 90 కోట్ల రూపాయలు అవుతుంది. 2012-13 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్ల అంచనా వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మిగతా క్లాసెస్‌కు కూడా దీనిని వర్తింప చేసే విషయంలో క్యాబినెట్‌లో డిస్కస్ చేసుకొని, క్యాబినెట్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చెప్పగలుగుతాము. ప్రశ్నలో పేర్కొన్న విధంగా డిలే ఎందుకు జరిగిందనే విషయానికి వస్తే.. జూన్‌లో విద్యా సంవత్సరం మొదలైంది. పాఠ్య పుస్తకాలను అక్టోబర్‌లో సరఫరా చేశారు. బోర్డ్ ఆఫ ఇంటర్మీడియట్ నంబర్ ఆఫ్ స్టూడెంట్సు, అమౌంట్ రిక్వైర్డ్ మొదలైన విషయాలు టి.టి.డీ. బోర్డుకు తెలపడం, బోర్డు నిర్ణయం తీసుకోవడం, అది కమ్యునికేట్ కావడం, వీళ్లు వివిధ ఏజెన్సీలకు ఆర్డర్లు ఇవ్వడం, వారు సప్లై చేయడం, వీటన్నింటి వలన ఇది కొంత ఆలస్యం జరిగింది. భవిష్యత్తులో ఈ పథకం అమలులో ఉండే పరిస్థితిల్లో ఈ డిలే పునరావృత్తం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఇది తిరుమల తిరుపతి దేవస్థానం తాలూకు డబ్బు కాని, ప్రభుత్వం తాలూకు డబ్బు కాదు. పూర్తిస్థాయిలో కేవలం భక్తులు దేవుడికిచ్చిన డబ్బు ఇది.

దీనిని దేవాదాయ, ధర్మాదాయ సనాతన ధర్మానికి కావలసిన కార్యక్రమాలకు నిర్వహించాలి తప్ప, ప్రభుత్వం చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలకు దేవుడి తాలూకు డబ్బును ఉపయోగించడమనేదానికి నేను అభ్యంతరం తెలియపరుస్తున్నాను. ఎందుకంటే.. ఇదొక ఆనవాయితీ క్రింద తయారైపోయింది. ప్రభుత్వం చేసే కార్యక్రమాలు ప్రభుత్వం చేయాలి. దేవస్థానం చేసే కార్యక్రమాలు దేవస్థానం చేయాలి. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదనే ఉద్దేశంతో దేవస్థానం తాలూకు, భక్తుల తాలూకు డబ్బునంతా తీసుకెళ్లి ప్రభుత్వ స్కీంలకు ఖర్చు పెట్టే పరిస్థితి రావడమనేది సరైన విధానం కాదు. రాష్ట్రంలో పాడై పోయిన, శిధిలావస్థలో ఉన్న దేవాలయాలున్నాయి. సనాతన ధర్మాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన కార్యక్రమాలను చేయవచ్చు. ఆ డబ్బుతో అనేక రకాలుగా చేయవచ్చు. దానికి కాదనడం లేదు.

అలాగే, ఇటీవల కాలంలో శ్రీకృష్ణ దేవరాయల సెంటినరీ సెలబ్రేషన్లు చేసారు. అప్పుడు కూడా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రూ. 5 కోట్లు తిరుమల తిరుపతి దేవస్థానం తాలూకు డబ్బునే తీసుకోవడం జరిగింది.

ఉ10.20

ఇలా ప్రతి దానికీ కూడా టిటిడినే ఒక సోర్స్ ఆఫ్ ఇన్కం కింద ప్రభుత్వం తీసుకోవడం జరుగుతోంది. ఆ సిస్టమ్ను అరికట్టే ప్రయత్నం చేయకపోతే ఈ సనాతన ధర్మానికి సంబంధించిన భక్తుల మనోభావాలను రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీసే చర్యగా ఉంటుంది. దీనిని మంత్రిగారు ఒకసారి కేబినెట్లో చర్చించి తగినటువంటి నిర్ణయాలు తీసుకోకపోతే దీనికి అంతం ఉండదు. పంచాయతీరాజ్ డిపార్టుమెంట్కు కొంత ఇచ్చేయమంటారు. ఆర్ అండ్ బికి కొంత ఇచ్చేయమంటారు. రైల్వే డిపార్టుమెంట్కు కొంత ఇచ్చేయమంటారు. లాస్ట్ టైం కూడా మేము దీనిని వ్యతిరేకించాము. అసలు ఈ ప్రతిపాదనలు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చేయడమేమిటి? వారు దేవస్థానాన్ని ఉద్ధరించమనండి. అక్కడ కాటేజీలు లేవు. 45000 మందికి మాత్రమే వసతి సౌకర్యాలున్నాయి. లక్ష మందికి అకామడేషన్ కావాలి. ప్రతిరోజూ లక్ష మంది వరకు వస్తారు. ఒక రోజు రాత్రి ఉంటారు. అంటే రెండు లక్షల మందికి అకామడేషన్ అవసరం ఉంది. అకామడేషన్ ఇంప్రూవ్ చేయమంటే చేయరు. దానికి మేం ఖర్చుపెట్టమంటారు. భక్తులందరూ రోడ్ల మీద స్నానాలు చేసే పరిస్థితి వస్తుంది. దేవుడి తాలూకు నిధులన్నింటినీ ముందుగా దేవస్థానంకు వచ్చే భక్తుల తాలూకు అవసరాలను తీర్చడానికి ఉపయోగించమని నేను కోరుతున్నాను.

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి : సార్, టిటిడి విద్యా సంస్థను స్వతంత్ర్యం రాకముందు నుంచీ నిర్వహిస్తోంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, టిటిడి తాలూకు విద్యాసంస్థలను టిటిడి ఫండ్స్‌ని ఉపయోగించడానికి నాకు అభ్యంతరం లేదు. అవి ఎలాగూ జరుగుతాయి. టిటిడి స్వయంగా నిర్వహించేటువంటి సంస్థలుంటే దానికి టిటిడి ఫండ్స్ ఖర్చు పెడతారు. దానికి మాకు అభ్యంతరంలేదు.

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి ః టిటిడి విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు ఆ పుస్తకాలు సప్లై చేయడంలో లీడర్ ఆఫ్ అపోజిషన్ గారికి ఉన్న అభ్యంతరం నాకు అర్థం కాలేదు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః లేదు, లేదు మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః ఇదే సందర్భంలో సనాతన ధర్మంలో టిటిడి డబ్బు ఖర్చు పెట్టడంలో అర్థముంది అది చేసి తీరాలి. విద్యాభివృద్ధి అనేది మనమందరమూ ఆహ్వానించదగిన పరిణామం. ఈ రోజు విద్యా రంగానికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టినా ప్రైవేటు వైపుకు దారి తీస్తూ పూర్తిగా ప్రైవేటు పరం చేస్తోంది. కనీసం టిటిడిలాంటి ధార్మిక సంస్థ అపర కుబేరుడైన వేంకటేశ్వర స్వామి డబ్బు అంతో ఇంతో భవిష్యత్తు ప్రణాళికకు ఉపయోగపడే విద్యారంగానికి ఖర్చు పెట్టడం ఏ మాత్రం తప్పులేదు. ఇదే సందర్భంగా దేవాదాయ శాఖమంత్రి గారిని రిక్వస్ట్ చేస్తున్నాను. రాయలసీమకే ఒక తలమానికంగా విద్యా సంస్థలు వెలిశాయి. బహుశా దేవాదాయ శాఖమంత్రిగారు కూడా ఎస్.వి. ఆర్ట్స్ కాలేజీలో చదివారు. కానీ రెండు దశాబ్దాలుగా అక్కడెక్కడా కూడా రిక్రూట్‌మెంట్ చేయకుండా హైస్కూలు నుండి డిగ్రీ కాలేజీ వరకు వాటిని పక్కదారి పట్టిస్తున్నాయి. ఇది కూడా పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ ) ః అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను చేసిన సెంటిమెంట్‌ను అప్రిషియేట్ చేస్తూ వారిని కూడా నేను రిక్వస్ట్ చేయదలిచాను. మానవసేవే మాధవ సేవ కాబట్టి పేద విద్యార్థులకు ఇచ్చినది కూడా దైవ సమాన విషయం కనుక దీనికి అభ్యంతరం చెప్పడంకన్నా అందరికీ ఇవ్వడానికి మీరు కూడా అంగీకరించాలి. ప్రభుత్వం ఇవ్వలేనపుడు ఆదర్శంగా చూపించి ఒక సంవత్సరం ఉచితంగా బట్టలు ఇచ్చింది. ప్రభుత్వం చేసేవరకూ దాతలు ఇవ్వడం సర్వ సాధారణం కనుక దీనికి మనం కొద్ది కాలం కొనసాగిస్తేనే మంచిదని వారు కూడా పునర్విచారించవలసిందిగా నేను రిక్వస్ట్ చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ఇవాళ ఎడ్యుకేషన్ మీద వచ్చింది. రేపు రోడ్లు వేయడానికి కూడా సంకల్పించారు. మరో దానికి కూడా రకరకాల డిపార్టుమెంట్స్‌కు ఫండ్స్‌ను డైవర్ట్ చేయడానికి శ్రీకారం

చుట్టారు. ఇవాళంటే విద్య గురించి వచ్చింది కాబట్టి మాట్లాడుతున్నారు. విద్య అనే కాదు అన్ని డిపార్టుమెంట్స్‌కు ప్రభుత్వం చేసే కార్యక్రమాలన్నింటికీ కూడా డైవర్ట్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇవాళే కాదు అన్ని ప్రభుత్వాలు అలాగే చేస్తున్నాయి. ఒక సనాతన సాంప్రదాయాన్ని పరిరక్షించే విధానంలో నేను ఒక భక్తుడిగా నా తాలూకు సెంటిమెంట్స్‌ను తెలియజేస్తున్నాను. అది ఒక డిపార్టుమెంట్‌తో సరిపోదు. అన్ని డిపార్టుమెంట్స్ కూడా అప్లై చేస్తున్నారు. దీనికి మీ ఫండ్స్ ఎంతున్నాయి, ఇవ్వండి అన్నారు. నేను మొన్న కూడా టెంపుల్ తాలూకు ఇంట్రస్ట్‌తో క్వశ్చన్ చేస్తే అందులో ఉన్న నిధులు బయటపెట్టకూడదు అందువల్ల అందరూ వస్తారు వద్దని మంత్రిగారు కోరారు కాబట్టి విత్‌డ్రా చేసుకున్నాను. కాబట్టి, టెంపుల్ ఇంట్రస్ట్‌తో సనాతన ధర్మాన్ని పరిరక్షించే కార్యక్రమాలను టేక్-అప్ చేయండి. కాని ప్రభుత్వం నిర్వహించే అన్ని శాఖల తాలూకూ భారాన్నికూడా టెంపుల్ మీద మోపడం సరియైనటువంటి విధానం కాదు అని ఇప్పటికీ నేను చెబుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః యల్.ఓ.పీ. గారిమీద గౌరవభావంతో నేను చెప్పేదేమిటంటే, ఇంత మంచి కార్యక్రమం వారు దీనిని ఇంకొక పొలిటికల్ యాస్పెక్టులో, ప్రభుత్వానికి ఏమి చేతగానట్టు, అసలేం కార్యక్రమాలు చేయనట్లు, అన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతోనే చేస్తున్నట్లు చెబుతున్నారు.

శ్రీ వీరభద్రరావు ః అన్ని ప్రభుత్వాలు అన్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః వారి హయాంలో అసలు టి.టి.డి. మీద కన్నేసి ఎక్స్చేకర్ దెబ్బతింటే, అప్పులపాలయి తాకట్టు పెట్టే పరిస్థితిలో రాష్ట్రం ఉన్నప్పుడు మొత్తం టి.టి.డి. సొమ్ము మీద కన్నేసినటువంటి వారు మరచిపోయి, ఇంత చిన్న మంచి కార్యక్రమం జరిగేటప్పుడు, దానికేదో జరిగిపోయింది, రోడ్లకు డైవర్టు చేసేస్తున్నారు. నేననేది ఏమిటంటే విద్యా దానం చేస్తున్నారు. మానవసేవే మాధవ సేవ అని పెద్దాయన రామయ్యగారు చెబుతున్నారు. దానికింత చర్చ ఏమిటండీ. ఒక మంచి కార్యక్రమం చేపట్టేప్పుడు, అసలీ ప్రభుత్వం పనికిరాకుండా అయినట్టు, ఇక మేము టి.టి.డీ. మీదనే డిపెండ్ అయినట్టు వారు నానార్థాలు తీయడం బాగోలేదు. దయచేసి నేను లీడర్ ఆఫ్ అపోజిషన్ గారికి చెప్పేదేమిటంటే సనాతన ధర్మాన్ని కాపాడుకుంటూనే, ఇతర మంచి కార్యక్రమాలను ప్రోత్సహించవచ్చు.

(అంతరాయం)

దానితోపాటు ఉదాహరణకు మంచినీరు సప్లైచేయాలా? ఎక్కడైనా టిటిడి మంచినీరు సప్లై చేస్తే ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందా? ప్రతిదానిని రాజకీయ కోణంలో చూస్తున్నారు. టిటిడి పవిత్రమైన సంస్థ. మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. దానిని డైవర్ట్ చేసి ఇక ప్రభుత్వం అంతా చేతకానట్లు ఉంది. డిపెండ్ అయినట్లుంది. వీరి హయాంలో బ్రహ్మాండంగా చేసినట్లు. మరి ఎవరికి జరిగింది. ఆనాడు అప్పులు పాలైపోయి మొత్తం తాకట్టు పెట్టి ఓవర్ డ్రాఫ్టులు చేసి అన్ని కుంభకోణాలు అయిపోయి ఆ నేపథ్యం అన్నీ మరిచిపోయి టిటిడి మీద పెట్టి ఈ రోజు ఎవరికి చెప్తున్నారు. ఏం మాట్లాడతారు. దయచేసి ఒక మంచి కార్యక్రమం జరిగేటప్పుడు సపోర్టు చేయండి. అందుకే ఆయనకు అట్లా అయింది అలిపిరి సబ్జెక్టు. దేవుడి సబ్జెక్టులోమంచిగా మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : ఏ ప్రభుత్వమైనా ఇలాగే చేస్తుందని అన్నాను. ఈ ప్రభుత్వం అని నేను అనలేదు. గతంలో మా ప్రభుత్వం చేసినపుడు కూడా నేను ఇలాగే వ్యక్తిగతంగా అభ్యంతరం చెప్పాను. అది నా సెంటిమెంట్. దీనిని రాజకీయ కోణంతో చూస్తున్నానని సోదరుడు చెప్తున్నారు. వెంకటేశ్వరస్వామి తాలూకు ఐదు కొండలు దేవుడివి కావని అన్న ముఖ్యమంత్రిని దేవుడు తీసుకెళ్ళిపోయాడు. దేవుడిని ముట్టుకుంటే నాశనమైపోతుంది ఈ ప్రభుత్వం. వెంకటేశ్వరస్వామిని ముట్టుకున్నటువంటి ఏ ప్రభుత్వం నిలబడదు. ఏ ముఖ్యమంత్రి నిలబడడు. ఏ ముఖ్యమంత్రి బతికి బయట పడడు. ఈ విధంగా దేవుడిని తినేద్దామనే పరిస్థితిని మాత్రం నేను సహించే పరిస్థితిలో లేదు. దేవుడి సంపద అంతా స్వాహా చేసే స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మేము దేవుడి తాలూకు సంపదను స్వాహా చేయాలనుకోలేదు. ఐదు కొండలను తినేద్దామని జీ.ఓ ఇష్యూ చేశారు. ఐదు కొండలను తినేద్దామనుకున్న మీ ముఖ్యమంత్రిని దేవుడు తీసుకెళ్ళిపోయాడు. ఇంకా మీకు * అని అడుగుతున్నాను. ఏం మాట్లాడుతున్నారు మీరు?

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: * మాట్లాడకు జాగ్రత్త.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : రౌడీయిజం చేస్తావా? నువ్వు ఏం మాట్లాడుతున్నావు? మీకు * లేదా? అని అడుగుతున్నాను. మీకు * లేదా? మీరు దేవుడి గురించి మాట్లాడుతున్నారు. ఏం మాట్లాడతారు? నోరుమూసుకోండి. * మీరు కూర్చోండి

ఉ.10.30

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు ః నువ్వెవరివి మాట్లాడడానికి? ఏం * చేస్తున్నావా ... * నువ్వెవరివు మాట్లాడడానికి...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః ఏయ్.. ఎక్కువ మాట్లాడద్దు... నాకేమీ గౌరవం పోదు, ఆయన అమర్యాద మాటలు మాట్లాడితే ఆయనకే గౌరవం పోతుంది... నువ్వు ఒక అపోజిషన్ లీడర్వి, నీకొక స్టేటస్, * సార్, ఆయనన్న మాటలు, నేనన్న మాటలను, రికార్డులు తెప్పించి, పరిశీలించండి, తెలుస్తుంది... దయచేసి మీరు ఇలా మాట్లాడడం మంచి పద్ధతి కాదు, ఇది పెద్దల సభ, నేను ఆయనను గౌరవిస్తూనే మాట్లాడాను...ఆయనే రౌడీ అంటున్నారు... ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నేను ఊరుకోను... ఇలాంటి వాళ్ళను చాలామందిని చూశాను... అధ్యక్షా, నేను ఎల్ఓపిగారిని ప్రతిపక్ష నాయకులనే గౌరవించి మాట్లాడుతున్నాను. పాపం ఆయనకు ఏమయిందో నాకు తెలియదు... ఇలాంటి వాళ్ళను చాలామందినే చూశాను... మేమేమి పిచ్చి మాటలు మాట్లాడడం లేదు... ఆయనే పిచ్చి మాటలన్నీ మాట్లాడారు...

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః కూర్చోండి... అందరూ కూర్చోండి...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు ః నువ్వే పిచ్చి ఆసుపత్రి నుండి వచ్చినట్లున్నావు... నాకేమీ పిచ్చి లేదు...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః ఇది పెద్దల సభ, ** అక్కడ మాట్లాడుదాము... అధ్యక్షా, నా గౌరవానికి భంగం కలిగే విధంగా నేను మాట్లాడలేదు... నేను గౌరవ ప్రతిపక్ష నాయకులని చెప్పాను... ఆయనే పొలిటికల్ యాంగిల్లో, యూజ్లెస్ ఫెలో అని మాట్లాడారు. కాబట్టి ఈ మాటలకు ఆయన క్షమార్పణ చెప్పాలి...

శ్రీ దాడి వీరభద్రరావు ః నేనెందుకు క్షమార్పణ చెప్పాలి... మీరే చెప్పాలి...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ హౌజ్‌లో * ఎవరు కాదో అందరికీ తెలుసు....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : కూర్చోండి... అందరూ కూర్చోండి... ఇద్దరూ మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలగించడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : నా యొక్క గౌరవానికి భంగం కలిగించిన మాటలు ఇవి, నేను అగౌరవంగా మాట్లాడలేదు... నేను గౌరవ ప్రతిపక్ష నాయకులు అని సంభోదించాను తప్ప, * మాట్లాడలేదు... ఆయనే * మాట్లాడారు... ఆయన నాకు క్షమార్పణ చెప్పాలి.... ఈ రాష్ట్రంలో ఎవరు * ఫెలోగా మాట్లాడుతున్నారో అందరికీ తెలుసు... కాబట్టి ఆయనే క్షమార్పణ చెప్పాలి...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు : నేను ఎవరికీ క్షమార్పణ చెప్పను. ఆయనే చెప్పాలి... మీరూ, మీ ముఖ్యమంత్రి దేవుడికి క్షమార్పణ చెప్పండి... I am representing the God... I am representing the Temple.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఎల్ఓపి గారు ఈ రోజు సంస్కారం లేని మాటలు మాట్లాడారు...

శ్రీ దాడి వీరభద్ర రావు : సంస్కారం నీకే లేదు... ఏం రౌడీయిజం చెలాయిస్తున్నావా...

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఇది పెద్దల సభ, దయచేసి పిచ్చి మాటలు మాట్లాడవద్దు...

శ్రీ దాడి వీరభద్ర రావు : నువ్వే పిచ్చిమాటలు మాట్లాడుతున్నావు...నావి పిచ్చి మాటలు కాదు...

MR. Deputy Chairman : Now, the House is adjourned for 10.00 Minutes.

(The House then adjourned at 10.34 a.m. for 10 Minutes)

***ఉ.11.20***

(THE HOUSE REASSEMBLED AT 11.25 A.M.)
(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: క్వశ్చన్ నెం.4, బాలసుబ్రమణ్యం గారూ. .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా! LOP గారు నా గౌరవానికి భంగం కలిగే విధంగా మాట్లాడారు. మీరు రికార్డు పరిశీలించండి. సభ్యుని యొక్క గౌరవం ప్రొటెక్టు చేయాల్సిన బాధ్యత ఛైర్‌కు ఉంటుంది. నేను ఏమి అన్నానో మీరు ఆల్‌రెడీ పరిశీలించారు. వారేమన్నారో కూడా మీరు రికార్డు పరిశీలించండి. ఇది నా ప్రతిష్టకు సంబంధించిన ఇస్యూ కాబట్టి, వారు హౌస్ ద్వారా విత్‌డ్రా చేసుకుంటారా? క్షమాపణ చెపుతారా? ఎందుకంటే ఇది నా గౌరవానికి సంబంధించిన ఇస్యూ, తరువాత నేను ఏమన్నా దానిని కూడా పరిశీలించండి. గౌరవ ప్రతిపక్ష నాయకులు నన్ను ఉద్దేశించి అన్న మాటలు, ఆ మాటలకు ఏమి ఆధారం ఉందో పరిశీలించిన తరువాత, ప్రశ్నలకు కొనసాగించండి. ఎందుకంటే ఇది నా ప్రతిష్టకు సంబంధించినటువంటి సమస్య.

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): اب جو ہوگیا سو ختم ہوگیا، اب پھر اس کے بارے میں کیوں بات کر رہے ہو؟ اس کو ختم کرو۔

جناب پی۔سدھاکر ریڈی (Sri P.Sudhakar Reddy): میں آپ کو نہیں بول رہا ہوں، بلکہ چیر مین صاحب کو بول رہا ہوں۔ لیڈر آف دی اپوزیشن جو بولے ہیں، ان کو معافی مانگنا چاہیئے اور اپنے words withdraw کرنا چاہیئے، کیونکہ یہ میری عزتِ نفس کا سوال ہے۔ آپ بیچ میں مت آیئے۔

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా! ఈ సమస్య మీద మీరు ఒక రూలింగ్‌ను ఇచ్చి క్లోజ్ చేయండి. మళ్ళా రెండు వైపులా మాటలు అంటే ఇది పెద్ద ఇస్యూ అవుతుంది.

శీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా! నేను ఎందుకు అంటున్నాను అంటే, ఇది నా గౌరవానికి సంబంధించిన విషయం.

(శ్రీ వైవిబి. రాజేంద్రప్రసాద్, శీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితరులు తమ స్థానాలలో లేచి నుంచుని, మైకు లేకుండా "మీకు ఒక్కరికే కాదు అందరికీ గౌరవం ఉంటుంది" అన్నారు. )

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: మినిస్టర్ గారు మాట్లాడతారు.

శ్రీ డి.శ్రీధర్‌బాబు ( మథని ) : అధ్యక్షా! ఒక సందర్భంలో సుధాకర్ రెడ్డిగారు కానీ పెద్దలు LOP గారు కానీ, గతంలో ఉన్న అట్‌మాస్ఫియర్ దృష్టిలో పెట్టుకొని టి.టి.డి ఆర్గ్యుమెంట్ విషయంలో మాటలు పెరగడం జరిగింది. LOP గారు అనుభవంగల వ్యక్తి, ఎన్నో సభలు చూసిన వారు, అంటే మీతో తప్పయింది అని అనడంలేదు, కానీ మీకున్న ఆవేదనతో, కన్‌విక్షన్, కమిట్‌మెంట్‌తో మీరు మాట్లాడినపుడు గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి కొద్దిగా నొచ్చుకున్నారు. వారు మాట్లాడినా, మీరు మాట్లాడినా ఇది పెద్దల సభ మేము అందరినీ కూడా ఆదర్శంగా తీసుకుంటాము. ఆ మాటలను LOP గారు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని మా ఆలోచన. సభ సజావుగ జరగడానికి వారి తోడ్పాటు ఎంతో అవసరం. సుధాకర్‌రెడ్డిగారు కూడా ఏమిమాట్లాడారో, వారి తరపున కూడా ఏమైనా ఉంటే వారు కూడా విత్‌డ్రా చేసుకుంటే సభ సజావుగా సాగడానికి అవకాశం ఉంటుంది. అంత పెద్ద ఇస్యూ కూడా ఏమీ లేదు. కానీ ఆవేదనతోని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా వారు ఈ సిద్ధాంతం పైన ఇస్యూ వచ్చినపుడు మాట్లాడారు, ఇప్పుడుకూడా ఒక సిద్ధాంతం పైన ఇస్యూ వచ్చినది కనుక, (LOP) గారు కన్‌విక్షన్ చూపించడానికి ప్రయత్నం చేశారు. స్పష్టతతో కూడిన అంశాన్ని మాట్లాడుతూ సమయంలో, ఏదో ఒక పర్సనల్ ఇస్యూ వచ్చేటప్పటికి ఆ విధమైన అట్మాస్ఫియర్ రావడం జరిగింది. నేను LOP గారు పెద్దమనసుతో విత్‌డ్రా చేసుకోవడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: LOP గారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ఇప్పుడు ఒక్క కన్విక్షన్‌తో, ఒక అభిప్రాయంతో తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు నేను కూడా ఈ విధానాన్ని వ్యతిరేకించాను. ఒక డివోటీగా నా పర్సనల్ ఒపీనియన్ నేను చెప్పాను. ఈ ప్రభుత్వం అని నేను ఏ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అనలేదు. ఏ ప్రభుత్వం అయినా ఇదే పని చేస్తుంది, ఇది సరియైనటువంటి విధానం కాదు అన్నాను. మినిస్టరు గారు, మీరు ఒకసారి కేబినెట్ లో ఈ విధానాన్ని చర్చించండి అన్నాను. నేను మిమ్మల్ని కూడా ఇబ్బంది పెట్టలేదు. మీరు చెపుతారా? లేదా? సభాముఖంగా విత్ డ్రా చేసుకుంటారా? లేదా? అని నేను అనలేదే. దానికి సభ్యులేదో అన్నారు, తరువాత నేనేదో అన్నాను. దీనికి వారు గానీ, నేను గానీ మాటలు విత్‌డ్రా చేసుకోవాల్సిన పని, క్షమాపణ చెప్పుకోవాల్సిన పని లేదు. సభని జరపాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత్ కుమార్ ( ఉంగుటూరు ) : అధ్యక్షా! గౌరవనీయ LOP గారు మాట్లాడుతున్నారు, కోపంలో ఉన్నప్పుడు, ఆ క్షణంలో కొన్ని మాటలు అనర్ధాలకు దారితీసే పరిస్థితి వస్తుంది. ఈ హౌస్ లో ఈ రకమైన సంభాషణలు కానీ, దూషణలు కానీ సమంజసం కాదు.

11.30am

శ్రీ వట్టి వసంత కుమార్ ః అధ్యక్షా, ప్రత్యేకించి నేను చెయిర్‌కి అప్పీలు చేసేదేమిటంటే I appeal to the Hon'ble Chair that you must give a ruling…… each and every Hon'ble Member has to address the Chair. ఏ వ్యక్తిలో నైనా పరస్పరం ఒకరినొకరు చూసుకొని మాట్లాడుకునే పరిస్థితి ఏర్పడినప్పుడే ఇటువంటి అవాంఛిత ఘటనలన్నీ కూడా జరుగుతాయి. పెద్దల సభ యొక్క రికార్డులో ఇటువంటి భాష పొందుపరచడం భావ్యం కాదు. ఇందులో నథింగ్ రాంగ్, ఎవరిని అప్పీల్ చేసిన కూడా ఎల్.వో.పి. గారిని కానివ్వండి, శాసన మండలి సభ్యులైనటువంటి శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు కానివ్వండి. to maintain the decorum and dignity of the House. దీనికి ఎవరు ఇండ్యువుల్‌గా ప్రెస్టేజికి పోవలసిన అవసరం లేదు. దీని మూలంగా మన మాటలు విత్‌డ్రా చేసుకున్నా, లేదు ఇవాళ జరిగిన దానికి మనకు పశ్చాతాపం ప్రకటించుకున్నా, దానివల్ల సభ యొక్క హుందాతనం, గౌరవం పెరుగుతుందే గాని, ఏ ఒక్క వ్యక్తిని కూడా కించపరచడమనేటిది జరగదు. దయచేసి, జరిగిన ఈ సంభాషణని విత్‌డ్రా చేసుకుంటే సమంజసంగా ఉంటుందని నేను భావిస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, నా సబ్మిషన్ ఏమిటంటే, మీరు రికార్డు పరిశీలించారు. నేను అని ఉంటే, మీరు ఏమి చెప్పినా దానికి సిద్ధం, ఎందుకంటే ఈ పెద్దల సభ గౌరవం మెయిన్‌టెయిన్ చేయాలి కాబట్టి, ఎల్.వో.పి. గారు అని వుంటే, ఫస్ట్ అన్నది ఎవరు, నేను ఏ రకంగా మాట్లాడెను? రికార్డులో ఉంది. గౌరవ శాసన సభ వ్యవహారాల మంత్రి గారు మాట్లాడినా, మంత్రి గారు శ్రీ వట్టి వసంత కుమార్ గారు మాట్లాడినా, గౌరవ ఎల్.ఒ.పి. గారు మాట్లాడినా, అందరము సభ గౌరవం కాపాడుదాము. దానిలో డిస్‌ప్యూట్ ఏమి లేదు. కాని నా ప్రతిష్టకు భంగము కలిగినటువంటి మాటలు ఉన్నాయి కాబట్టి, నేను వారిని ఉద్దేశించి మొదట మాట్లాడితే నేను దేనికంటే దానికి, ఏ రకంగా రెగ్యులేట్ చేయాలో నా తరఫున నేను చూస్తాను. వారు అని ఉంటే, దానిని పరిశీలించి చూడండి సార్, వారు ఒకసారి అని, నేనేదో క్షణిక కాలం పాటు అనేది కాకుండా, మాగ్నిమిటి ఉండాలి. వారే అంటారు ఒక క్షణం ఉంటదని, రాష్ట్రమంతా ఎంతోమంది విట్‌నెస్ చేస్తున్నారు. మీడియా ఉంది, ఏం మాట్లాడారో వారికి తెలుసు. ఇది నా ప్రతిష్టకు సంబంధించినటువంటి విషయం కాబట్టి గౌరవ ఛైర్మన్ గారిని నేను కోరేది ఏమిటంటే, రికార్డులోకి వెళ్లండి, ఎవరు ముందు అన్నారు? ఎవరు ఏమి అన్నారు దానిని పరిశీలించి రూలింగ్ ఇవ్వమనండి.

మిష్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః నేను తరువాత పరిశీలించి చెబుతాను. ఇప్పుడు నెక్ట్స్ క్వశ్చన్ కి వెళదాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, ఎప్పుడు చెబుతారండి?

Mr. DEPUTY CHAIRMAN: After the break.

**వివిధ భాషలలో ప్రాథమిక పుస్తకాల ప్రచురణ ( 104 )**

ప్రశ్న నెం.6091

సర్వశ్రీ
ఎం.వి.ఎస్. శర్మ,
బాలసుబ్రమణ్యం విటాపు,
కచ్చా జార్జి విక్టర్,
ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన ప్రాథమిక విద్య, ఎస్ఎస్ఎ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ప్రభుత్వం, సవర, కురి, కోయిటూర్, గొండి, కొలమి, బంజారా, లంబాడ, చెంచు భాషలలో ప్రాథమిక వాచకాలను ప్రచురించడమయిందా ;

బి) అయితే, ఒక్కొక్క మాండలీకంలో ఈ ప్రాథమిక వాచకాల ద్వారా విద్యను గరపడానికి చేసిన ఏర్పాట్లు ఏమిటి ;

సి) చెల్లించిన ప్రతిఫలంతోపాటు నియమించిన బోధకుల సంఖ్య ఎంత ?

**సమాధానం**

ఎ) అవునండీ.

బి) ప్రాథమిక వాచకాల ద్వారా విద్యను గరపడానికి బహుభాషా విద్యా పాఠశాలలన్నింటిలో గిరిజన మాతృభాష ఉపాధ్యాయులను / విద్యా వాలంటీర్లను నియమించడమయింది.

సి) ఆవశ్యకతను బట్టి బహుభాషా విద్యాపాఠశాలలన్నింటిలో మొత్తం 2394 మంది బోధకులను నియమించడమయింది. వారిలో ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైన వారికి రూ.1800/-లను, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి రూ.2000/-లనూ, డిగ్రీ ఉత్తీర్ణులయిన వారికి రూ. 2500/-లు, డి.ఇడి/బి.ఇడి ఉత్తీర్ణులైన వారికి రూ.3000/-లనూ చెల్లించడమవుతున్నది.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (శ్రీకాకుళరొ, విజయనగరం, విశాఖపట్టణం ) : గిరిజన ప్రాంతంలో వివసిస్తున్న వారికి మంచి అవకాశం, మన రాష్ట్రం చేస్తున్నటువంటిది మంచి ప్రయోగం. తెలుగు భాష రాని వారికి, తెలుగు భాషలోకి తీసుకువచ్చి, విద్యా రంగంలో వారిని మెయిన్ స్ట్రీమ్‌లో కలపడానికి చేసేటువంటి ఒక మంచి ప్రయోగం ఇది. ఇది సీరియస్‌గా ఇంప్లిమెటు చేసినటువంటి చోట మంచి ఫలితాలొస్తున్నాయి. ఇది చెబుతున్నటువంటి టీచర్స్‌కి ఎక్కడ సరిగా శిక్షణ లేదు, ఎస్.ఎస్.ఏ. వారు శిక్షణను ఇచ్చేటువంటి ప్రోగ్రామ్ ఎక్కడ ఏర్పాటు చేయలేదు. వారికి ప్రత్యేకమైనటువంటి శిక్షణ ఇచ్చేటువంటి విషయాన్ని పరిశీలిస్తారా? టీచర్స్‌కి సంబంధించి ప్రత్యేకమైనటువంటి పని మీద కాకుండా, 1,2,3 తరగతులకు వేరేగా మిగతా రెగ్యులర్ క్లాసెస్ చెప్పాల్సిన పని నుండి వారు డైవర్టు అవుతున్నందు వల్ల గిరిజనులకు నష్టం జరుగుతుంది. దాని మీద ఏదైన పర్యవేక్షణ జరిపి, సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటారా? ఈ టీచర్స్‌కి ఇచ్చేటువంటి వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారు పుల్‌టైమ్ వర్క్ చేస్తున్నారు. కాబట్టి, ఆ వేతనాల్ని సవరించి ఐ.టి.డి.ఎ. లో మాదిరిగా సి.ఆర్.టి. లకు ఇచ్చిన మాదిరిగా వీరికి కూడా వారి మాదిరిగా సమానమైన వేతనాలు చెల్లిస్తారా? ఈ భాషలతోపాటు విశాఖ జిల్లాలో దీనివల్ల ఒక్క ప్రయోజనము కూడా రాలేదు. అక్కడ ప్రధానంగా మూడు తెగలున్నాయి, అందులో ఒకరు అభివృద్ధి చెందారు. మిగతావి బగత, కొండదొర. వీటిలో ముఖ్యంగా కొండదొర, వీరికి సంబంధించి బహు భాషా వాచకము ఇంట్రడ్యూస్ చేయాలని. అందరిలోకి వారు బాగా వెనుకబడి ఆ ప్రాంతంలో ఉన్న పెద్ద తెగ వారు. వారు భాషను వెలుగులోకి తీసుకురావడానికి ఏదైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, డి.పి.ఇ.పి. ఉన్న కాలంలో ఈ బహుభాషా వాచకాలను తయారు చేయడం జరిగింది. వీటిని తయారు చేయడానికి సంబంధించిన పాలసీ నిర్ణయాలు జరిగినప్పుడు గాని, ఆ పుస్తకాలు ఎలా ఉండాలి అనే దానికి సంబంధించి గాని, నేను కూడా అప్పుడు ఒక అకాడమీషన్‌గా పాల్గొనడం జరిగింది. ఒక ఆంధ్రప్రదేశ్ తప్ప, భారతదేశంలో ఇటువంటి ప్రయోగం చేసిన రాష్ట్రం ఏదీ లేదు. అంత ఉన్నతమైనటువంటి ఆశయంతో ఇది జరిగింది. ప్రధానంగా ఈ ఆర్డినరీ ఉపాధ్యాయులకి గిరిజనులకు సంబంధించిన మాతృ భాష రాక పోవడం, ఈ వాచకాల్లో తెలుగు ఉండడంతో, ఒకటి, రెండు తరగతులలో వారి భాష ఏమీ అందులో లేక, అది కొత్తగా అనిపించడం, ఏదో ఫారిన్ లాంగ్వేజిని చూసినట్టు ఉండి, చాలా తీవ్రమైనటువంటి సమస్య ఎదురవుతున్న సందర్భంలో, ఈ వాచకాలలో వాళ్ల భాషతో ప్రారంభించి, ఒకటి, రెండో తరగతి, మూడవ తరగతి అయ్యేసరికి, ఒక ట్రాన్సిషన్‌తో తెలుగులోకి తేవాలనే ఉద్దేశంతో పెట్టినటువంటి పథకం. చాలా చోట్ల మంచి రిజల్ట్స్ కూడా వచ్చాయి. రెగ్యులర్ టీచర్స్‌కెమో వాళ్ల భాష రాదు, అక్కడున్న స్థానికులను అపాయింట్ చేసుకుందామంటే వారికేమో తెలుగు రాదు. ట్రాన్సిషన్ ఎలా జరగాలనేది చాలా గందర గోళంగా మారింది. రెండు భాషల్లోనూ ప్రవేశం ఉన్నవారు మాత్రమే ఈ వాచకాల్లో చెప్పడానికి సరిపోతారు.

అలాంటి వారు రూరల్ ఏరియాస్‌లో ఎక్కువగా దొరకడం చాలా కష్టం అవుతుంది. పథకం మొత్తంగా మరింత జాగ్రత్తగా అమలు జరిగేందుకు ఒక పరిశీలన చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. శైలజానాథ్ ( సింగనమల ) : అధ్యక్షా, దేశం మొత్తము మీద ఈ గిరిజన భాషల్లో విద్య నేర్పించాలి తద్వారా తెలుగు భాషలోకి మార్చాలనే ప్రయోగం మన రాష్ట్రంలో మొదలు పెట్టాము. 2004-05 లో దీనిని పైలెట్ బేసిస్ క్రింద ఇక్కడ ప్రాక్టికల్‌గా లాంచ్ చేశాము. మంచి ఫలితాలొస్తున్నాయి. కాని మాకు కూడా కొన్ని ఆపరేషన్ ప్రాబ్లమ్స్ వస్తూ ఉన్నాయి. అందులో ప్రధానంగా గిరిజన భాష నుండి తెలుగు భాషలోకి మళ్లించే ఆ సంధి కాలాన్ని పరిశీలిస్తున్నాము. అవసరమైతే ఖచ్చితంగా దానిని మరొక్కసారి పరిశీలించడానికి ప్రజల పక్షాణ, విద్యార్థుల పక్షాన ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం లేదు. స్థానికంగా ఉన్న వాళ్లని విద్యావాలంటీర్లుగా పెడుతున్నాం. ఇక్కడ రెగ్యులర్ టీచర్లకు ఉభయ భాషల్లో కూడా ప్రావీణ్యం సంపాదించి పెట్టడమన్నది మంచి ఆలోచనగా భావిస్తున్నాను. మంచి సూచనగా కూడా తీసుకుంటున్నాము, అంతే కాకుండా దీనిని ఎక్సెటెండ్ చేయడానికి కూడా ఆలోచిస్తున్నాము. అలాగే, భగతులకు గాని, కొండ-దొరలకు గాని. కొండ దొరల లాంగ్వేజిలో ఆల్‌రడీ చదువు చెప్పిస్తున్నాము. మేము ఇచ్చే భాషల్లో, సర్వ భాష ఇస్తున్నాము. కొండ, కువ్వి, ఆదివాసి ఒరియా విశాఖపట్నంలో, కోయ పశ్చిమ గోదావరి, ఖమ్మంలో, బంజార వరంగల్‌లో అట్లాగే గొండి, కొలమి ఆదిలాబాద్ భాషల్లో ఇస్తున్నాము. ఇక్కడ టీచర్లకి వేరే పని అప్పగిస్తున్నాము అని అంటున్నారు. టీచర్లకి వేరే పని అప్పగించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి అసలే లేదు. అయితే ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ, టీచర్లకి ఒక్క చదువు చెప్పడమే ప్రధానబాధ్యతగా ముందుకు పోతున్నాము, వేరే పని పెట్టద్దు అనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉంది. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలనే దాంట్లో భాగంగా, మాతృ భాషలోనే ఎక్కువగా ఫలితాలొస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తుంది. ఇంగ్లీష్ మరియు వేరే మాధ్యమాలుగా మాత్రమే గుర్తిస్తాము, చదువు మాత్రము మాతృ భాషలోనే చెప్పడం జరుగుతుంది.

11.40 a.m.

ఇందులో మీ అందరి సహకారం కోరుతున్నాను. వేతనాల పెరుగుదల గురించి మాట్లాడారు. వ్యక్తిగతంగా నాకూ ఆలోచన వుంది, మా డిపార్టుమెంటు వాళ్లతో మాట్లాడాను. గిరిజన ప్రాంతాలలో పని చేసే వారిని పల్లపు ప్రాంతాలలో పని చేసే వారితో సమానంగా చూడడానికి వీలు కాదని నాకున్న వ్యక్తిగత అభిప్రాయం . అయితే మంత్రిగా దాన్ని పరిశీలించడానికి మా అధికారులతో కూడా మాట్లాడాను. గిరిజన ప్రాంతాలలో చదువు చెప్పే విద్యా వాలంటీర్లకు ఏదో ఒక విధంగా వెసులుబాటు కల్పించే ఏర్పాటు చేస్తామని ఈ వేదిక ద్వారా తెలియజేస్తున్నాను. మీరందరూ కూడా అప్రిషియేట్ చేయాలి. పెద్దల సభ నుంచి మాకు ప్రోత్సాహం కావాలి. గిరిజన భాషలో పుస్తకాలు ప్రింట్ చేయించి వారితో చది

వించి, తర్వాత వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం . మొత్తం మీద రాష్ట్రంలో వ్యావహారికంగా నడిచేది తెలుగు భాష కాబట్టి, గిరిజన భాష నేర్చుకుంటూ తెలుగు భాషలోకి మళ్లే కార్యక్రమం తీసుకున్నాం, ఇంకొక సారి పరిశీలన చేద్దాం . ఆ పిల్లలు తెలుగు లోకి ఎప్పటిలోగా మారగలరో మరింత శాస్త్రీయ పద్ధతిని తయారు చేయడానికి కృషి చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ యం.వి.యస్.శర్మః అధ్యక్షా, బోధించే విద్యా వాలంటీర్లకు ట్రెయినింగ్ గురించి అడిగాను. వారు బోధించడానికి ప్రత్యేకమైన ట్రెయినింగ్ ఇవ్వాలి, ఎందుకంటే రెండు భాషలు చెప్పాలి కాబట్టి . వారికి ఆ ప్రత్యేమైన ట్రెయినింగ్ ఏర్పాటు చేయాలి. వాళ్లను డైవర్ట్ చేస్తున్నది వేరే పనులకు కాదు గానీ వారితో వేరే క్లాసులు చెప్పిస్తున్నారు. వాళ్లు ఒకటి, రెండు, మూడు క్లాసుల మీద ఫోకస్ చేయాలి . జనరల్గా షార్టేజ్ ఉండడంతో వారిని వేరే క్లాసులకు పంపిస్తున్నారు. స్పెషలైజ్డ్ వర్క్ మీద వాళ్లు ఉండడం లేదు.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, విద్యా వాలంటీర్ల ద్వారా గిరిజనుల భాషను తర్జుమా చేసి తెలుగు తెలిసిన వారితో గిరిజనులకు బోధించడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ల భాషలో పుస్తకాలు ప్రింట్ చేయడం, బోధించడం అన్నది చేస్తున్నారంటే ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. అయితే మంత్రిగారు ఏమన్నారంటే – విద్యా వాలంటీర్లను పెడతాం, ట్రెయినింగ్ ఇస్తాం అని అంటున్నారు. ఒక వైపు విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చింది. ఆ చట్టం ప్రకారం విద్యా వాలంటీర్లు ఉండకూడదు, అప్రెంటిషిప్ ఉండకూడదు, కాంట్రాక్ట్ సిస్టం ఉండకూడదని మీరే చెబుతున్నారు, ఆ చట్టం అమలులోకి వచ్చింది . ప్రభుత్వమే దానికి తూట్లు పొడిస్తే ఎలా? కాబట్టి విద్యా వాలంటీర్లని అనకుండా వారికి ట్రెయినింగ్ ఇచ్చి, రెగ్యులరైజ్ చేసి వారిని రెగ్యులర్ టీచర్స్ అని అనండి. అప్పుడు వాళ్లు ఉత్సాహంగా వుంటారు, ఎక్కువ వేతనాలు వస్తాయి, కొంచెం మంచిగా చదువు చెప్పడానికి అవకాశం వుంటుంది. విద్యా హక్కు చట్టం వచ్చింది కాబట్టి ఈ విద్యా వాలంటీర్ల సిస్టంను, అప్రెంటిష్ సిస్టంను రద్దు చేయడానికి సిద్ధంగా వున్నారా? చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యస్. శైలజానాథ్ః ఈ విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే ముందుంది. టీచర్స్‌ని విద్యార్థుల రేషియో ప్రకారం నింపుడానికి అన్ని చర్యలను ప్రభుత్వం చేపడు తుంది. డియస్సి లో పెద్ద ఎత్తున పోస్టులను ప్రకటించిన విషయం గుర్తు చేస్తున్నాను, త్వరలో వాటిని భర్తీ చేస్తారు. మధ్యలో గ్యాప్ వున్నపుడు అర్హత వున్న విద్యా వాలంటీర్ల సర్వీసెస్‌ను ఉపయోగించుకో వడం జరుగుతుంది. పల్లపు ప్రాంతాలలో ఈ సంవత్సరం నుంచీ బిఇడి, డిఇడి లేకుండా విద్యా వాలంటీ ర్లను కూడా తీసుకోరు. గిరిజన ప్రాంతాలలో అభ్యర్థులు లేరు కాబట్టి దాన్ని సడలించుకుని అక్కడ ఇచ్చాం. ప్రత్యేకంగా బోధించడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రం ఏర్పాటు చేస్తున్నాం. మరింత బాగా శిక్షణ

ఇవ్వడానికి గౌరవ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలతో మాట్లాడడానికి నాకు అభ్యంతరం లేదు. ఈ సంవత్సరం ఎరుకల భాష అయిన గదబ భాషలోకూడా కొత్తగా పుస్తకాలు తయారుచేయడానికి కృషి చేస్తున్నాం. ఆ భాషలో ప్రావీణ్యం వున్న వాళ్లు తక్కువగా వున్నారు. మనమే పుస్తకాలు తయారు చేసుకుని, ఆ మౌలికమైన భాషను తెలుగులోకి మార్చుకుని చేసే మంచి ప్రయత్నం చేస్తున్నాం . మాకు వచ్చే అనుమానాలను తీర్చుకుంటున్నాం , అందరమూ కలిసి పని చేద్దాం . గిరిజన ప్రాంతాలలో చదువు లేక వాళ్లు వెనకబడి వున్నారు. వాళ్ల భాషలోనే వారికి అక్షర జ్ఞానం కల్పించే బాధ్యత మనపై వుంది. ఈ ప్రయత్నాన్ని ఆశీర్వదించమని కోరుతున్నాను. ఈ విషయంపై ప్రత్యేకంగా మాట్లాడుకుందాం, హౌస్ అయిన తర్వాత ఒకరోజు యస్‌సిఇఆర్‌టి మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను కలిపి ఒక సమావేశం ఏర్పాటు చేస్తాం, దయచేసి మీరు సమయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

## స్వయం సహాయనిధి నుండి ఆర్థిక సహాయం

ప్రశ్న నెం . 6239 .. సర్వశ్రీ గుండుమల తిప్పేస్వామి, కనుకుల జనార్థన్‌రెడ్డి, మహ్మద్ జానీ .. ఎమ్మెల్సీలు (105)

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిధి క్రిందకు రాని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అటువంటి సహాయం పొందిన వ్యక్తుల సంఖ్య జిల్లాల వారీగా వివరాలు ఏమిటి? గత రెండు సంవత్సరాలలో ఆ నిధి నుండి వ్యయం చేసిన మొత్తం ఎంత?

ఇ) రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం జాబితాలోకి రాని అనేక వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని విస్త రింపజేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఈ)అయితే, వాటి వివరాలు ఏమిటి?

వైద్య విద్యాశాఖా మంత్రి(శ్రీ కొండ్రు మురళీ మోహన్)

అ) అవునండీ

ఆ) జనవరి 01, 2010 నుండి డిసెంబర్ 31, 2010 వరకు 1968 మంది లబ్ధిదారులకు రూ.2,38,09,400లు, జనవరి 01,2011 నుండి డిసెంబర్ 31,2011 వరకు 4982 మంది లబ్ధిదా రులకు రూ.31,52,09,287లు, మొత్తం 6950 మంది లబ్ధిదారులకు రూ.33,90,18,687 లు మంజూరు చేయడం జరిగింది.

ఇ) లేదండీ

ఈ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, మంత్రిగారు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద లబ్ధి పొందిన వారి వివరాలను జిల్లాల వారీగా చదివారు చాలా సంతోషం . ఆరోగ్యశ్రీ పరిధిలోకి చాలా మంది రావడం లేదు, వారికి తగిన వైద్యం లభించడం లేదు. దాని వల్ల వాళ్లు సియం రిలీఫ్ ఫండ్ కోసం వెళ్లడం జరుగుతోంది. వాళ్లకు ఖర్చయ్యేది ఎక్కువ, సియం రిలీఫ్ ఫండ్ క్రింద వచ్చేది చాలా తక్కువ. నెలల తరబడి తిరిగితే వారికి వచ్చేది అయిన ఖర్చులో పది శాతం మాత్రమే. వాళ్లు ఖర్చును భరించలేకపోతున్నారు. మీద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, సియం రిలీఫ్ క్రింద ఇచ్చే మొత్తాన్ని పెంచాలి. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న పుడు ఎక్కువ మొత్తమే ఇచ్చే వారు. ఇప్పుడు మాదగ్గరకు వచ్చిన వాళ్లకు మేము ఎమ్మెల్సీలుగా వుండి రికమెండ్ చేస్తే, రూ.5వేలు ఇవ్వమని రాస్తే రూ.3వేలే ఇస్తున్నారు.

(సియం రిలీఫ్ ఫండ్ క్రింద ఎక్కువ మొత్తమే ఇస్తున్నారని అధికార పార్టీ సభ్యులు చెప్పారు. )

సరే, ఇస్తున్నారు నేను కాదనడం లేదు. కానీ ఎక్కువ మొత్తం పొందిన వారు సంతోషిస్తున్నారు, ఏమీ రానీ వాళ్లు చచ్చిపోతున్నారు . సంతోషపడిన వాళ్ల సంఖ్య తీసుకురావాలా లేక చచ్చిపోయిన వారి సంఖ్య తీసు కురావాలా? మేము రికమెండ్ చేస్తూ లేఖ రాసినా రూ.3వేల కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. మాదగ్గర వివరాలున్నాయి, కావాలంటే ఇస్తాం . ముఖ్యమంత్రిగారు ఇవ్వడం లేదని మేము అనడం లేదు. ఈరోజు

డాక్టర్ చదువు పూర్తి చేసుకుని డిగ్రీ తీసుకునే సరికి ఇంకొక రకమైన రోగాలు వస్తున్నాయి. డాక్టర్స్ ఇప్పుడు ప్రతి దానికీ స్కానింగ్ అంటున్నారు, రూ.20వేల బిల్లు వేస్తున్నారు . ఎందుకంటే పైనుంచి క్రింద వరకు స్కానింగ్ చేస్తున్నారు. పెద్ద మొత్తంలో బిల్లు వేస్తున్నారు, మరి ఆ బిల్లు కట్టేవారు ఎవరు? గవర్న మెంటు బాగానే చేస్తోంది, చేయడం లేదని అనడం లేదు. ఇంతకు ముందు డాక్టర్లు నాడి పట్టుకుని చూసి ఏ రోగమో చెప్పి మందులు ఇచ్చే వారు. ఈరోజు స్కానింగ్ చేస్తే తప్ప మందులు ఇవ్వడం లేదు. బిల్లులు చెల్లించలేని పరిస్థితి వుంది. మీకందరికీ తెలుసు, నల్గొండ జిల్లాలో ఎన్ని హాస్పిటల్స్ కట్టించినా అక్కడ డాక్టర్లు లేరు. అటువంటి చోట్ల గవర్నమెంటు డాక్టర్స్‌ను పెట్టి వైద్య సదుపాయాలు కల్పిస్తే, పరిస్థితి ఇంత వరకు రాదు కదా !

11.50am

అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని ఏమీ ఇవ్వడంలేదని బ్లేమ్ చేయడంలేదు. చాలామంది పేదలు అవస్థపడుతున్నారు. ఒక్కొక్క టాబ్లెట్ వంద రూపాయలనుండి రెండు వందల రూపాయలవరకూ రాస్తున్నారు. ఒక్కరోజు పనిచేస్తే వంద రూపాయలు కూడా కూలీ రాని పేదవారు రెండువందలు పెట్టి ఎలా మందులు కొనుక్కోగలరు? ఇటువంటివి చాలా ఉన్నాయి. కాబట్టి, ఈ విషయమై పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇవ్వడం లేదు, మంత్రిగారు రికమెండ్ చేయడం లేదని మేము అనడం లేదు. దయచేసి దీనిపై ఏదైనా ప్రతిపాదన చేసే అవకాశం ఉంటే దానిని చేయాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సుధాకర బాబు ( అసెంబ్లీ ) ః ఈ రోజు పెద్దలు జనార్ధనరెడ్డి గారు మాట్లాడారు. అయితే, నాకు తెలిసినంతవరకూ, పేషెంటుకు సహాయం అందించిన ఏకైక వ్యక్తి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు. ఒక డ్వాక్రా మహిళ హార్ట్ ఆపరేషన్ చేయించుకుంది, ఆమె వైద్యానికి దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చయింది, పాపం డబ్బులేదు, ఇల్లు కుదువబెట్టుకుంది. నేను స్వయంగా ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి రిక్వెస్ట్ చేస్తే, వెంటనే లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడే నా సెల్‌ఫోన్‌కు ఒక మెసేజ్ వచ్చింది. ఒక పండ్లు అమ్ముకునే వ్యక్తికి రూ. 1,62,500/ డాక్టర్లు బిల్లు ఇచ్చినదాని ప్రకారం అతనికి ఆ సొమ్మును ఇవ్వడం జరిగింది. దయచేసి గౌరవ సభ్యులు అది గమనించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. దేశాయ్ తిప్పారెడ్డి ( స్థానికసంస్థలు ) ః ఆరోగ్యశ్రీ క్రింద రాని జబ్బులేకాదు, దాని కింద వచ్చే జబ్బులలో కూడా cutler implant గానీ, కొన్ని cancer జబ్బులు, organ transplantation వంటి వాటికి ఆరోగ్య శ్రీ యొక్క లిమిట్ కొంతవరకే ఉన్నది. ఆ లిమిట్‌ను పెంచవలసిన అవసరమున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము. మరొక అతి ముఖ్యమైనదేమంటే ఇవి టైంకు రావడం లేదు.

ఎందుకంటే cutler implantation కు రూ.12లక్షలు కావలసి వస్తుంది. క్యాన్సర్ కీమో థెరపీలో కూడా చాలామంది పేషెంట్స్‌కు రెండు లక్షల లిమిట్ దాటిపోయింది, మేము ఇంక ట్రీట్‌మెంట్ ఇవ్వలేమని కార్పొరేట్ ఆసుపత్రులు వెనక్కి తిప్పి పంపే పరిస్థితి వస్తున్నది. కాబట్టి, కొన్ని జబ్బులకు ఎగ్జమ్షన్ ఇచ్చి ఆరోగ్యశ్రీ యొక్క లిమిట్‌ను పెంచవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ జానీ ( అసెంబ్లీ ) ః సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ విషయమై – ఈ కార్యక్రమం ఎంతో గొప్పగా జరుగుతోంది. జిల్లావారీగా లెక్క వేస్తే మొత్తం బాగుంది. ఆరోగ్య శ్రీ కార్యక్రమం పరిధిలోకి రాని రోగులకు ఈ ఫండ్‌లో ఇంపార్టెన్స్ ఇవ్వాలి. దానికోసం మంత్రిగారిని కోరేదేమంటే ఆరోగ్యశ్రీ కింద రాని జబ్బులకు వాటికి ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చి సి.ఎం. రిలీఫ్‌ఫండ్ నుండి నిధులు విడుదలయ్యేలా చూడాలి.

**Dr. RAYAPATI SRINIVAS: Deputy Chairman Sir, I would like to know whether the answers furnished to Question No.6239 (5) so particularly for (a) and (c), as mentioned below:**

**<u>QUESTIONS</u>**

**a) Whether it is a fact that many people not coming under the purview of Rajiv Arogya Sree Scheme have been given financial assistance through C.M. Relief Fund?**

**c) Whether there are any proposals to extend the C.M. Relief Fund assistance to several diseases not included in the list of Rajiv Arogya Sree Scheme?**

**<u>ANSWERS</u>**

**a) Yes, Sir**

**c) No Sir.**

మం(ంతిగారు ఒకసారి 'A' కు సమాధానం ' C' సమాధానం కరక్టా కాదా అనేది వెరిఫై చేసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కనుకుల జనార్థన రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబితే ధన్యవాదాలు చెప్పాను. నేను ముఖ్యమంత్రిగారు డబ్బులు ఇవ్వడం లేదని చెప్పలేదు సార్. నేను ఏ సభ్యుల జోలికీ పోను. మంత్రిగారు ఆరోగ్యశ్రీ కింద రాని జబ్బులకు డబ్బులు ఇస్తున్నామని చెప్పారు. వాస్తవానికి మంత్రిగారు చెప్పిన ఫిగర్‌కు కూడా నేను ఒప్పుకున్నాను. కానీ, చాలావరకూ అడిగిన మేరకు వాళ్లకు సరిపడ డబ్బు అందడం లేదు అని చెప్పాను. దానిని ఎక్కువ చేయాలని అడుగుతున్నాను కానీ, ఇవ్వడం లేదని అనలేదు. అందుకు సంబంధించిన ప్రతిపాదన ఏదైనా ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీమోహన్ (రాజాం) : అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు, సి.ఎం. రిలీఫ్ ఫండ్ గురించి ప్రశ్న వేయడం జరిగింది. ముఖ్యంగా దీని పూర్వాపరాలు మనమందరం తెలుసుకోవాలి. 1978 లో ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ అనేది పెట్టడం జరిగింది. దానిని మన ఆంధ్రప్రదేశ్‌లో సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ గా రీనేమ్ చేయడం జరిగింది. 1980 నుండి బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బిసీలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయాలని నిర్ణయించడం జరిగింది. 1990లో కిడ్నీ , కాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధులకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అది కూడా మాగ్జిమమ్ రూ. 30వేలకు లిమిట్ పెట్టడం జరిగింది. 2005లో కొన్ని అదనపు వ్యాధులను కూడా అందులో చేర్చడం జరిగింది. లిమిట్‌కూడా రూ.50వేలు చేయడమైనది. 2006లో సి.ఎమ్.రిలీఫ్ ఫండ్ రివైజ్ చేసి Government Letter of Authority ని చెక్‌గా పరిగణించవలసిందిగా ఉత్తర్వులు ఇవ్వడమైనది. ఆసుపత్రులలో కూడా ఇందుకు సంబంధించి ఒక రిజిస్ట్రర్‌ను నిర్వహించాలని చెప్పాము. ఆసుపత్రులు పది శాతం డిస్కౌంటును ఇవ్వాలని కండిషన్ పెట్టడం జరిగింది. దీనిని DME & DH ఆసుపత్రులను తనిఖీచేయాలి. పేదవర్గాలకు ఇన్‌సూరెన్స్ విషయంలో కూడా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ దిశగా తీసుకునే చర్యల్లో భాగంగానే ఏప్రియల్ 1 , 2007లో 3 జిల్లాలకు వర్తించే ఆరోగ్య ఇన్‌సూరెన్స్ ఫస్ట్ స్కీం పెట్టడం జరిగింది. 2.10.2008 కి మొత్తం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వర్తింప చేయడమైనది. ఇప్పుడు మనం మాట్లాడుకునే సి.ఎం. రిలీఫ్ ఫండ్ విషయమై ఆరోగ్య శ్రీలో లేని జబ్బుల కోసం నిర్దేశించడమైనది. తెల్లకార్డు దారులందరినీ ఆరోగ్యశ్రీలో కవర్ చేయడమైనది. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని తెల్లకార్డులు, దాదాపు 2కోట్ల 25లక్షల కుటుంబాలకు మనం కవర్ చేయడమైనది. దాని పరిధి దాటి ఏవైనా వస్తే, అవి సి.ఎం. రిలీఫ్ ఫండ్ కోసం వస్తాయి. ఇందులో చాలావరకు సహాయం చేస్తున్నాను. తెల్లకార్డు లేని వారికి, అరోగ్యశ్రీ స్కీములో లేని జబ్బులకు సహాయం చేయడం జరుగుతున్నది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : గౌరవ సభ్యులు అడిగిదేమంటే – ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు, ఆ విషయం కాదనడంలేదు. ఎవరైతే పేషెంట్స్ అప్లై చేసుకుంటున్నారో, వారికి అడిగినంత డబ్బులు రావడం లేదు, వారు అడిగిన మొత్తం ఇచ్చేవిధంగా, దానిని కొంచెం ఎక్కువ చేయమని అడుగుతున్నారు.

SRI KONDRU MURALI MOHAN: It is the discretionary power of the Hon'ble Chief Minister.

శ్రీ వట్టి వసంతకుమార్ : అధ్యక్షా, అసలు దీనిపేరే సి.ఎం. రిలీఫ్ ఫండ్. దీనికి నిర్దిష్టంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించబడలేదు. వివిధ వర్గాల నుండి వచ్చిన డొనేషన్లు గానీ, ఎక్సైజ్‌నుండి వచ్చిన పర్సంటేజీ కొంత సి.ఎం. రిలీఫ్ ఫండ్ కింద జమ అవుతుంది. ఇది అక్కడున్న నిధుల లభ్యతను బట్టి మాగ్జిమమ్ ఎంత వీలైతే అంత ఇవ్వడం జరుగుతుంది. ఈ డిస్క్రిషన్‌ను మనం ఇన్‌సిస్ట్ చేసి ఇది

నూరు శాతం అడిగినంత సొమ్ము ఇవ్వలేదు అనే భావన కలిగేలాగా ఇక్కడ మనం చర్చించుకోవడం సబబు కాదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను.

ప.12.00

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. రాయపాటి శ్రీనివాస్ ' సి' ప్రశ్నకు సమాధానం మనం లేదండీ అని చెప్పిన దాని గురించి అడుగుతున్నారు. ఎందుకు లేదండీ అని చెప్పామంటే ఇది పాలసీ లేదని చెప్పాము. కాబట్టి దానికి సంబంధం లేదని అలా చెప్పడం జరిగింది. అలాగే సభ్యులు శ్రీ జనార్ధన్ రెడ్డి మరియు కొంతమంది సభ్యులు అన్నారు. సి.ఎం. రిలీఫ్ ఫండ్ క్రింద నిధులు తక్కువగా రిలీజ్ చేస్తున్నారని, అలాగే ఈ సహాయ నిధి చాలా తక్కువ మంది పేషెంట్స్‌కు అందుతుందని చెప్పారు. ఈ పథకం క్రింద ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న లబ్దిదారులు తగ్గలేదు. ఒక్క హైదరాబాదుకే మనం ఈ సంవత్సరంలో రూ. 2,39,73,500 లు, సి.ఎం. రిలీఫ్ ఫండ్ క్రింద యివ్వడం జరిగింది. జిల్లాల వారీగా 2011 సంవత్సరానికి గానూ ముఖ్యమంత్రిగారి సహాయనిధి నుంచి విడుదల చేసిన మొత్తాలు చూస్తే, రంగారెడ్డి జిల్లాకు రూ. 2,13,28,000 లు, కరీంనగర్ జిల్లాకు రూ. 2,15,40,000 లు, నల్గొండ జిల్లాకు రూ. 3,28,69,008 లు, మెదక్ జిల్లాకు రూ. 1,37,62,500 లు, వరంగల్ జిల్లాకు రూ. 3,02,48,264 లు, మహబూబ్‌నగర్ జిల్లాకు రూ. 1,43,81,500 లు, వై.ఎస్.ఆర్ కడప జిల్లాకు రూ. 3,04,55,498 లు, తూర్పుగోదావరి జిల్లాకు రూ. 1,24,73,800 లు, ఆదిలాబాదు జిల్లాకు రూ. 66,26,000 లు, అనంతపూర్ జిల్లాకు రూ. 2,05,05,100 లు, కర్నూలు జిల్లాకు రూ. 74,42,500 లు, నిజామాబాదు జిల్లాకు రూ. 53,54,500 లు, ఖమ్మం జిల్లాకు రూ. 76,20,500 లు, గుంటూరు జిల్లాకు రూ. 95,45,500 లు, క్రిష్ణా జిల్లాకు రూ. 65,39,000 లు, పశ్చిమ గోదావరి జిల్లాకు రూ. 44,82,000 లు, ప్రకాశం జిల్లాకు రూ. 73,94,000 లు, నెల్లూరు జిల్లాకు రూ. 1,07,04,000 లు, చిత్తూరు జిల్లాకు రూ. 2,19,91,500 లు, విశాఖపట్టణం జిల్లాకు రూ. 24,09,817 లు, శ్రీకాకుళం జిల్లాకు రూ. 23,19,300 లు, విజయనగరం జిల్లాకు రూ. 12,43,500 లు, గా ఉన్నాయి. అంటే ఎవరయితే ఎక్కువ రిప్రజంట్ చేస్తున్నారో తద్వారా సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా ఆ మొత్తాన్ని రిలీజ్ చేయడం జరుగుతుంది కాబట్టి వారికి ఎక్కువ మొత్తంలో రిలీజ్ చేయడం జరుగుతుంది. రంగారెడ్డి, హైదరాబాదు కరీంనగర్ లాంటి జిల్లాల వారు కొంచెం ఎక్కువగా రిప్రజంట్ చేయడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అవును, నల్లగొండలో నేను కూడా వంద మెంబర్స్‌కి యిప్పించాను.

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, అన్నీ బాగానే జరుగుతున్నాయి. సభ్యులు శ్రీ తిప్పేస్వామి అడిగిన వాటిని కూడా ఈ ఆరోగ్య శ్రీ లో ఏ పరిధి ఉందో ఆ పరిధిని గురించి ఆలోచించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహ్మద్ జాని : అధ్యక్షా, ఆరోగ్య శ్రీ పథకం జాబితాలోకి రాని వ్యాధులకు కొంచెం ఎక్కువ పర్సెంట్ నిధులను యిచ్చేలా చూడమని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హాస్పిటల్స్‌లో టీచింగ్ ఆసుపత్రులు గానీ, ఇతర కార్పోరేట్ ఆసుపత్రులు గానీ, గవర్నమెంటు ఆసుపత్రులు గానీ ఒక ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకం ఉందనుకుని పేషెంట్ ట్రీట్‌మెంటుకోసం వెళితే, ఆ హాస్పిటల్‌లో ఆరోగ్య శ్రీ పథకం లేకపోయినా ముందు పేషెంట్‌కు ట్రీట్‌మెంటు స్టార్ట్ చేస్తున్నారు. తరువాత మీ వ్యాధికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించదు. మీరు టోటల్‌గా డబ్బు కట్టండని చెప్పడం వల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి నేను మంత్రిగారికి చేసే సూచన ఏమిటంటే, జిల్లా వారీగా తీసుకుని ఆ జిల్లాలో ఉన్నటువంటి ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ పథకం ఏ హాస్పిటల్‌కు వర్తిస్తుంది, ఏ హాస్పిటల్‌లో ఏ జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం క్రింద ట్రీట్‌మెంటు దొరుకుతుందనే వివరాలను ఒక బుక్ లెట్‌లో ప్రింట్ చేసి ఏ జిల్లాకు ఆ జిల్లా యిచ్చినట్లయితే పేషెంట్సుకు కూడా ఈ హాస్పిటల్‌కు వెళితే ఈ జబ్బుకు ట్రీట్‌మెంటు దొరుకుతుందనే ఒక అవగాహన ఉంటుంది. నేరుగా వారు ఆ ఆసుపత్రులకే వెళ్లి ట్రీట్‌మెంటు చేయించుకునే అవకాశం ఉంటుంది. ఆ రకంగా బుక్‌లెట్‌ను జిల్లాల వారీగా తయారుచేసి ప్రజలకు అందజేస్తే బాగుంటుందని మంత్రిగారికి తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, ఎల్.ఒ.పి. గారు చెప్పిన ఈ విషయాన్ని తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

## <u>కస్తూరిబా పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమం</u>

ప్రశ్న నెం. 6214 (106)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని కస్తూర్బా పాఠశాలల విద్యార్థులకు జానపద, పురాతన, సంప్రదాయ కళా రూపాలను పరిచయం చేయడానికి గాను శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడమయిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) పాఠశాలలో అట్టి కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించడానికి ఏదైనా ప్రణాళిక ఉన్నదా?

**సమాధానం**

గౌరవనీయులైన ప్రాథమిక విద్యా శాఖ మంత్రి (డా. ఎస్. శైలజానాథ్)

అ) అవునండీ.

**ఆ)** "హరివిల్లు" పేరిట 2011 సంవత్సరంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పాఠశాలల్లో వేసవి శిబిరాలను నిర్వహించడమయింది.

**ఇ)** అవునండీ.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) : అధ్యక్షా, 2011 వ సంవత్సరం హరివిల్లు పేరిట, 2012 జనవరి నెలలో ఐదు రోజుల పాటు స్పిక్ మెర్కే అనే ప్రోగ్రాము క్రింద, ప్రతి సంవత్సరం వేసవిలో ఈ కార్యక్రమాన్ని కండక్ట్ చేస్తున్నారు. కాని రెసిడెన్షియల్ పిల్లలకు ప్రతి రోజు ఇటువంటి యాక్టివిటీస్ స్కూలులో ఉంటే వాళ్లకు జానపద, పురాతన, సంప్రదాయ కళా రూపాల పట్ల, సంగీతం పట్ల, డ్రాయింగ్ పట్ల ఒక అవగాహన రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మంత్రిగారిని నేను కోరేదేమంటే, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను మీ స్వంత పిల్లలుగా చూసుకుంటూ వాళ్లు ఏ రిప్రజెంటేషన్ యిచ్చినా మీరు తక్షణమే స్పందిస్తున్నారు. బాగా వాళ్ల గురించి ఆలోచన చేస్తున్నారు. కాబట్టి ఈ ప్రతిపాదన కూడా మీరు పరిశీలించి వారికి న్యాయం చేయాలని నేను కోరుతున్నాను. మా ప్రతిపాదన ఏమిటంటే, అన్ని కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ స్కూళ్లలో కూడా ఈ క్రాఫ్ట్, సంగీతం, డ్రాయింగ్ టీచర్ పోస్టులను కూడా సి.ఆర్.టి.ల నుంచి తీసుకున్నట్లయితే వాళ్లు ప్రతిరోజు ఈ యాక్టివిటీస్ పిల్లలతో చేయించి వారిని మంచి పిల్లలుగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ రకమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, మా శ్రమను గుర్తిస్తు న్నందుకు ధన్యవాదాలు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల గురించి రెండు మాటలు ఈ సందర్భంగా చెప్పాలి. ఈ విద్యాలయాలలో ఉన్న పిల్లలు అవుట్ ఆఫ్ ది స్కూలు చిల్డ్రన్ లేకపోతే అనేక కారణాల వల్ల చదువుకి దూరమైన అనేక మంది ఆడపిల్లలకు చదువు చెప్పడం కోసం ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. దాదాపు 738 కెజిబివి స్కూళ్లను మన రాష్ట్ర ప్రభుత్వం నడిపిస్తున్నది. ఈ స్కూళ్లలో చదివే పిల్లలు చాలా నిరుపేదల పిల్లలు, ఆడపిల్లలు, చదువును అనేక కారణాల వల్ల మధ్యలోనే ఆపేసిన పిల్లలు, ఈ యాక్టివిటీస్ అన్నీ చాలా అవసరం ఉన్న పిల్లలు. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లు, ఆ పిల్లలకు సంగీతం, నృత్యం, చేతి వృత్తులు, బొటిక్ మొదలగు కోర్సులను నేర్పించాలనే ఉద్దేశ్యంతో గత 2010-11 సంవత్సరంలోనే ట్రైనింగ్ యిప్పించాము. అది మాకు చాలా ఎంకరేజింగ్‌గా అనిపించింది. ఈ సంవత్సరం కూడా అది ప్లాన్ చేస్తున్నాము. వచ్చే సంవత్సరం నుండి ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లని ఏదో ఒక ప్రాతిపదికపై కెజిబివి స్కూళ్లలోనూ మరియు ఇతర పాఠశాలలో కూడా నియమించాలనే ఆలోచన మాదగ్గర ఉంది. ఇది తప్పకుండా కార్య రూపం దాల్చుతుందని తమద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు దోమ తెరలు

ప్రశ్న నెం. 6144 (107)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు దోమ తెరలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) వియత్నాం నుండి దాదాపు 3 లక్షల దోమతెరలను ప్రభుత్వం సేకరించిన విషయం, ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ దోమ తెరలు విశాఖపట్నం పోర్టులో నిరుపయోగంగా పడి ఉన్నాయన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

## సమాధానం

గౌరవనీయులైన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొండ్రు మురళి మోహన్)

అ) అవునండీ, మలేరియా పరాన్న జీవి వార్షిక సూచి 2 కంటే ఎక్కువ 5 కంటే తక్కువ వ్యాప్తి చెందడం ఆధారంగా ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు మద్దతు యిచ్చి సరఫరా చేసిన దోమ తెరలను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, ఖమ్మం వంటి 5 జిల్లాలలో పంపిణీ చేయడమవుతున్నది.

ఆ) లేదండీ. వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు మద్ధతుతో ఈ మలేరియా అంశం మీద ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత జిల్లాలైన ఖమ్మం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి తదితర జిల్లాలన్నీ కవర్ చేస్తున్నట్లు గౌరవ మంత్రిగారు చెప్పారు. ఈ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు చాలా అర్థవంతమైన ప్రాజెక్టు. ఆ ప్రాంతాలలో గిరిజనుల నిరక్షరాస్యత కారణంగా వారి ఆరోగ్య కారణాల దృష్ట్యా తీసుకునే ఈ కార్యక్రమానికి ముందుగానే ఒక కంటింజెన్సీ ప్లాన్ ఉండాలి. జూన్, జూలై ముందు వర్షాలు ప్రారంభం అయితే పెద్ద ఎత్తున, ఏజెన్సీ ప్రాంతాలలో అన్‌నోన్ డెత్‌లు చాలా వస్తున్నాయి. మలేరియా వ్యాధి కూడా ఆ మరణాలకు ఒక కారణం. దయచేసి గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరేదేమంటే ఈ విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోండి. ప్రపంచ బ్యాంకు ఒక సదుద్దేశ్యంతో ఈ ప్రాజెక్టుకు మద్ధతు యిచ్చినప్పుడు దీనిని సద్వినియోగం చేసి, నిర్లక్ష్యం లేకుండా, ఐటిడిఎ సూపర్ విజన్ కూడా ఎప్పటికప్పుడు ఉండి దీనిమీద ప్రత్యేక చర్యలు చేపట్టే అవకాశం ఉందా ? ఉంటే ఆ రకంగా ప్లాన్ ఎప్పటినుంచి మొదలు పెడతారు ? ఈ లాప్సెస్‌కు గల కారణాలు ఏమిటి ? మీ ద్వారా నేను మంత్రిగారిని అడిగేదేమంటే ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు సరఫరా చేయవలసిన దోమతెరలు విశాఖపట్నం పోర్టులో నిరుపయోగంగా పడి ఉండడానికి గల కారణాలు ఏమిటి ? దీనికి సంబంధించి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి ? ఐటిడిఎ అధికారుల నిర్లక్ష్యం, లాప్సెస్ ఏమైనా ఉన్నాయా ? ఈ లాప్సెస్ కనుక వాస్తవమైతే వాటికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నేను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, దోమలు ఏజెన్సీ ప్రాంతాలలోనే కాక హైదరాబాదు నగరంలో కూడా ఎక్కువగా ఉంటున్నాయి.

మ12.10

హైదరాబాద్‌లో ఇంతకుముందు దోమలమందు కొట్టేవారు. ఆ దోమలమందుతో కొస్త దోమలు తగ్గేవి. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గానీ, ఎక్కడాగానీ దోమలమందు కొట్టడం లేదు. దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ దోమల వల్ల మలేరియా లాంటి రోగాలు వస్తున్నాయి. వీటి నిర్మూలనకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయడానికి టి.విలలో గానీ, సినిమా థియేటర్లలో గానీ ప్రకటనలేమైనా తయారుచేసే ప్రయత్నమేదైనా చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

డాక్టర్ డి.తిప్పారెడ్డి : అధ్యక్షా, డెంగ్యూ లాంటి ఫీవర్‌ను వ్యాప్తిచేసే ఎడిస్ ఈజిప్ట్ వైరస్ అనేది ఉదయంపూట మాత్రమే కుడుతుంది. In order to curb the diseases such as Dengue, Malaria etc., the Mosquito Nets from Viatnam are being distributed. It will not serve any purpose. We have to produce the Mosquito Repellents. The Mosquito Nets may not give 100% protection. ఈ జ్వరాలు కలిగించే దోమలు పగటిపూటే ఎక్కువగా సంచరించే అవకాశం ఉంది.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, సభ్యులు సుధాకర్ రెడ్డి గారు విశాఖపట్నం పోర్టులో దోమతెరలు ఉండిపోయిందని చెప్పడం జరిగింది. అవి ముందుగా వేర్‌హౌస్‌లోకి రావడం జరుగుతుంది. అక్కడి నుంచి శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేటకు లక్షా నలభై వేలు, విజయనగరం జిల్లాలోని పార్వతీపురంకు లక్షా నలభై ఐదు వేలు, విశాఖపట్నం జిల్లా పాడేరుకు మూడు లక్షలా ఎనిమిది వేల అరవై ఆరు, తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరంకు లక్షా అరవైవేలు, ఖమ్మంజిల్లా భద్రాచలంకు రెండు లక్షలా అరవై వేల దోమతెరలు పంపించడం జరిగింది. వేర్‌హౌస్‌లో వెంట వెంటనే అరేంజ్‌మెంట్స్ చేయడానికి వీలులేదు కాబట్టి కొంత టైం తీసుకోవడం జరిగింది. అలాగే దానికి కేంద్ర ప్రభుత్వంవారు డబ్బులు కూడా కట్టడం జరిగింది. ఇది ల్యాప్స్‌గానీ, ఎవరి వల్లా ఇబ్బందిగానీ కాదు. అనుకున్న సమయంలోనే అందజేయడం జరిగింది. ఫిబ్రవరి 19వ తేదీ నాటికి ఒక్క దోమతెర కూడా లేకుండా పంపించడం జరిగింది. పంపిణీలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా లోకల్‌లోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను పెట్టడం జరిగింది. ఆశా వర్కర్స్‌కు చెప్పాము. ప్రైమరీ హెల్త్ డాక్టర్లను కూడా యాక్టివేట్ చేశాము. ప్రజా ప్రతినిధుల ద్వారానే వాటిని పంచడం జరిగింది. మార్చి చివరిలోపు ఒక్క దోమతెర కూడా మా దగ్గర ఉండకుండా ప్రజలకు చేరే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నాము. సభ్యులు డెంగ్యూ వ్యాధి గురించి కూడా చెప్పడం జరిగింది. ఈ సూచనలన్నీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, తీసుకున్న చర్యలను కచ్చితంగా మీకు మళ్ళీ తెలియజేస్తాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం ఎన్ని లక్షల రూపాయలు వైద్యానికి సంబంధించి ఖర్చు పెట్టినా అవి ప్రజలకు అందడం లేదు. దానివల్ల జబ్బులు తిరిగి వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానికోసం ప్రభుత్వ పరంగా మీరు విజిలెన్స్ కమిటీలు ఏమైనా నియమించారా? నియమించకపోతే ఎప్పటిలోగా నియమిస్తారు? రెవ్యూ లేకపోవడం వల్ల హిల్‌టాప్ ప్రాంతాలలో ఉన్న వాళ్ళకి వైద్యం అందక నిందలైతే మాత్రం మనమీదకు వస్తోంది.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో చాలా మంది స్థానిక ప్రతినిధులను పెట్టాము. అక్కడి స్థానిక వైద్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి కింది లెవల్ వరకు అందరమూ రెవ్యూ చేస్తున్నాము. ఏ విధమైన ఇబ్బందీ లేదు. అలాగే మోహన్ రెడ్డి గారు హైదరాబాద్‌లో దోమల గురించి అన్నారు. నిజంగానే కాలువలున్న ప్రాంతాలలో దోమలున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటికే వారితో సమావేశం నిర్వహించి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. మురికినీరు ఉన్న చోట్ల ఏమి చేయాలి? మంచి నీరు ఉన్న చోట్ల ఏమి చేయాలి? కచ్చితంగా వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పనిచేయడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః మోహన్ రెడ్డిగారు చెప్పినట్లు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కూడా దోమల మందు కొట్టడం లేదు.

శ్రీ కొండ్రు మురళి మోహన్ ః అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడడం జరిగింది. అలాగే మున్సిపల్ కార్పొరేషన్స్ అన్నింటితో కూడా ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

**ఆయుష్ శాఖలో అవకతవకలు**

ప్రశ్న నెం. 5996 (108)

సర్వశ్రీ జల్లి విల్సన్, పి.జె.చంద్రశేఖర్, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన వైద్య విద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఆయుర్వేద, హోమియో, యునాని వంటి వివిధ వైద్య విధానాలలో కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేస్తున్న డాక్టర్ల మొత్తం సంఖ్య ఎంత ;

ఆ) వారిని వైద్యాధికారులుగా హోదాను కల్పించేందుకు, రెగ్యులరు పదవులను భర్తీ చేసే సమయంలో వారికి వెయిటేజీని ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఇ) డాక్టర్లకు సబంధించి జరిగిన పూర్వపు రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న విషయం వాస్తవమేనా ;

ఈ ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**సమాధానం**

**(గౌరవనీయులైన వైద్య విద్య శాఖ మంత్రి, శ్రీ కొండ్రు మురళి మోహన్)**

అ) ఈ తేదీ నాటికి కాంట్రాక్టు ప్రాతిపదికపై 145 మంది ఆయుర్వేద వైద్యాధికారులు, 111 మంది హోమియో వైద్యాధికారులు, 95 మంది యునాని వైద్యాధికారులు పనిచేస్తున్నారు.

బి) వైద్యాధికారుల హోదాలోనే నియుక్తులయినందున తిరిగి హోదాను కల్పించే ప్రశ్న ఉత్పన్నం కాదు. రెగ్యులర్ రిక్రూట్‌మెంటులో కాంట్రాక్టు వైద్యాధికారులకు వెయిటేజిని విస్తరింప చేయాలని కాంట్రాక్టు వైద్యాధికారుల నుండి అభ్యర్థనలు అందాయి. అవి పరిశీలనలో ఉన్నాయి.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, దేశీయ వైద్య విధానమైన ఆయుర్వేదం, హోమియో, యునానిలను కాపాడుకొని విస్తరించుకోవాల్సిన అవసరం ఉంది. వాటి గురించి ప్రజలలో కూడా చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే వాటి కొరకు సమర్థవంతమైన డాక్టర్లను నియామకం చేసుకోవాల్సిన అవసరం

ఉంది. మంత్రిగారు ఇచ్చిన రెండవ ప్రశ్నకు సమాధానంలో రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లో కాంట్రాక్టు వైద్యాధికారులకు వెయిటేజి విస్తరింప చేసే విషయం పరిశీలనలో ఉందన్నారు. ఎన్ని అభ్యర్థనలు అందాయి? ఎప్పటిలోగా వాటిని పరిశీలిస్తారు? నిర్ధిష్టంగా సమయం ఏదైనా ఉంటే తెలియజేయాలని కోరుతున్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ఆయుర్వేదం, హోమియో, యునానికి సంబంధించిన వైద్యాధికారులందరూ కూడా కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నారు. అలాగే 2011-12, 2012-13 సంవత్సరానికి గాను యంబిబియస్ పాసైన తర్వాత, మన విద్యార్థులు మెడికల్ చదువులు చదువుకొని ఆయుర్వేదం, యునాని, హోమియోకు రావలసిన వారు ఎవరైతే ఉన్నారో నాకున్న సమాచారం ప్రకారంగా మన రాష్ట్రంలో 150 మంది మెడికల్ విద్యార్థులకు సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. కనుక ఆయుర్వేదం, హోమియో, యునాని వైద్యాధికారులను కాంట్రాక్టు పద్ధతిమీద నియమించుకున్న నేపథ్యంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ రెగ్యులేషన్స్ వారికి వర్తించవు కాబట్టి అటు విద్యార్థులకు, ఇటు వైద్యాధికారులకు నష్టం జరుగుతున్నది. కాబట్టి దానిని తొలగించడానికి ఏ తరహా చర్యలు తీసుకుంటున్నారు?

అలాగే డైరెక్టుగా రిక్రూట్‌మెంట్ చేయడానికి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసిన సమయంలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు రంగంలో పనిచేస్తున్న ఆయుర్వేద వైద్యాధికారులు ఎవరైనా మిస్ అయిపోయినట్లయితే, కొత్తగా వచ్చిన వారిని అధిగమించి పాస్ కావడం కష్టం కనుక కేవలం వారికి వెయిటేజ్ ఇవ్వడం గురించే మాట్లాడుతున్నారు. కానీ, ఇన్ని సంవత్సరాల నుండి సర్వీస్ చేయించుకుంటూ వారిని ఆటోమేటిక్‌గా వారి పదవులలో రెగ్యులరైజ్ చేయాల్సినటువంటి నేచురల్ జస్టిస్‌ను ఉల్లంఘించడం జరగుతోంది. అంతేగాక, బయట నోటిఫికేషన్‌కు వెళ్ళినందువల్ల ఇప్పుడు పొరపాటున వారు సెలక్టు కాకపోతే పది, పదిహేను సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారికన్నా కొత్తగా వచ్చిన వైద్యులు సీనియర్ అయిపోయి, జీవితాంతం వారి యొక్క సర్వీస్‌లో, వారియొక్క వైద్య వృత్తిలో గణనీయమైన నష్టం, కష్టం వాటిల్లి తత్ఫలితంగా వైద్య సేవలలో కూడా దాని ప్రభావం ఉండే పరిస్థితి ఉంది. అలాగే విద్యార్థులకు సీట్లు రాకుండా ఉండి, హాస్పిటల్స్‌లో బెడ్ స్ట్రెంక్త్ పెరగకపోవడం వైద్యాధికారుల యొక్క అసంతృప్తికి కారణమవుతోంది. వాటికి సంబంధించి సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ. 12.20

శ్రీ కొండ్రు మురళి మోహన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా, ఇప్పటికీ 351 మంది డాక్టర్లు కాంట్రాక్ట్ బేసిస్ మీద ఆయుష్‌లో పనిచేస్తున్నారు. ఆయుర్వేదంలో 145 మంది, హోమియోలో 111 మంది, యునానిలో 95 మంది వైద్యాధికారులుగా పనిచేస్తున్నారు. వీటికి సంబంధించి గవర్నమెంట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లో కాంట్రాక్టు వైద్యాధికారుల మార్కుల వెయిటేజి, వారు ఎన్ని సంవత్సరముల నుండి పనిచేస్తున్నారు, మొదలైన అంశాలన్నీ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. చాలావరకూ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అప్లయ్ చేయాలి కాబట్టి ఇవన్నీ కమిటీ నిర్ణయిస్తుంది. దాని ప్రకారం న్యాచురల్ జస్టిస్‌కి వ్యతిరేకంగా ఎవరూ వెళ్ళం. అలాగే హాస్పిటల్స్‌లో బెడ్స్ లేవనీ, పి.జి. సీట్లకు సంబంధించి గౌరవ సభ్యులు చెప్పిన దాని ప్రకారం కావలసినటువంటి ప్రొఫెసర్లు, అసిస్టెంటు ప్రొఫెసర్లకు సంబంధించిన ఫైలు మీద ఇప్పటికే సంతకాలు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరంలో అన్ని చర్యలను తీసుకుంటాము. అదేవిధంగా బెడ్ స్ట్రెంగ్త్‌ను కూడా పెంచడం జరిగింది. అలాగే ఆయుర్వేదిక్, యునాని, హోమియో వైద్యాలను ప్రజలలోకి ఎక్కువగా తీసుకువెళ్ళాలి. ఇవి మన భారతదేశపు సొత్తు. వీటికి సంబంధించిన ప్రాపగాండ చాలా తక్కువగా ఉంది. దీనిపై ప్రజాప్రతినిధులు కూడా దృష్టి సారించాలని, అందరూ సిన్సియర్‌గా పనిచేసి, దీనికి మంచి పేరు తెచ్చేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. అదేవిధంగా ఆయుర్వేదం, హోమియో, యునాని వైద్యాధికారులు ఎంతమంది కావాలో, అంత మందిని నియమించేందుకు ప్రభుత్వం సమ్మతంగా ఉంది.

## కార్పొరేట్ పాఠశాలలు, పనితీరు

ప్రశ్న నెం. 6134 (101)

సర్వశ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, రుద్రరాజు పద్మరాజు, కపిలవాయి దిలీప్ కుమార్, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మాధ్యమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) అనేక కార్పొరేట్ / ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్న విషయం వాస్తవమేనా ;

ఆ) కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులు మధ్యతరగతి ప్రజలకు అధిక భారానికి కారణమవుతున్న విషయం, ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రామాణీకృత విద్యను అందించడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన మాధ్యమిక విద్యా శాఖ మంత్రి (శ్రీ కె. పార్థసారథి)

అ) లేదండీ.
(కానీ, పాక్షికంగా ఉందని చెప్పవలసి వస్తుంది.)

ఆ) లేదండీ.
(కానీ పాక్షికంగా ఉందని చెప్పవలసి వస్తుంది.)

ఇ) ప్రభుత్వం, 30-07-2010 తేదీగల విద్య (పి.ఇ. ప్రోగ్రాం.1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.42లో గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలకు ఫీజు విధానాన్ని క్రమబద్ధీకరించింది. అంతేకాక, రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారులందరూ తమతమ జిల్లాలో అనధికారికంగా పనిచేస్తున్న ప్రయివేటు, కార్పొరేటు పాఠశాలలన్నింటిని వెంటనే మూసివేయవలసిందిగా వారికి ఆదేశాలను జారీ చేయడమయింది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, ముందుగా మంత్రిగారు వాస్తవాలను పాక్షికంగా ఒప్పుకున్నట్లే కనుక వారిని అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలోనే, ఎక్కడో కాదు, ముఖ్యంగా మన హైదరాబాదులోనే ప్రైవేటు స్కూల్సు ఎక్కువగా వస్తున్నాయి. సుమారుగా 80 శాతం మేరకు ప్రైవేటు పాఠశాలలు గవర్నమెంట్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం వాటి ఫంక్షనింగ్ ఉండడం లేదు.

ఇంతకుముందే మంత్రిగారు చెప్పినట్లుగా ఫీజులకు సంబంధించిన అంశంలో ఒక జీవోను కూడా తీసుకురావడం జరిగింది. జీవో వచ్చినంత మాత్రాన సరిపోదు, దానిని అమలు చేయాలి కదా! ఆ జీవోను అమలు చేసేవారు ఎవరు? ప్రతి జిల్లాలో డిఈఓలు ఉంటారు. ఏ డిఇఓ అయినా ఒక్కసారన్నా ప్రభుత్వ పాఠశాలలకు గానీ, కార్పొరేట్ స్కూల్స్‌కు గానీ వెళ్ళి ఇన్‌స్పెక్షన్ చేశారా! ఈ రోజు కార్పొరేట్ స్కూల్స్ అన్నీ 200 గజాలు, 300 గజాల స్థలాలలో మూడంతస్థుల భవనాలలో, చిన్న చిన్న గదులలో ఒక్కొక్క గదిలోనూ సుమారు 50, 60 మంది విద్యార్థులను పెడుతున్నారు. అక్కడ లిఫ్ట్ ఉండదు, స్టెయిర్ కేసు కూడా ఉండదు. అక్కడ పొరపాటున అగ్ని ప్రమాదాలు జరిగి పిల్లలు చనిపోతే, ఆ బాధ్యతను డిఈఓలు తీసుకుంటారా? అసలు డిఈఓల పని ఏమిటి? వాళ్ళు ఏం విజిట్ చేస్తున్నారు? ఒకవేళ ప్రైవేటు స్కూళ్ళను డిఈఓలు విజిట్ చేసినా కూడా వారు ఇచ్చే మర్యాదలు తీసుకుని వెళ్ళిపోతున్నారు. ఇది మరీ అన్యాయమైపోయింది. ఎలాంటి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను వారు పాటించడం లేదు. ప్రైవేట్ స్కూల్స్‌లో సుమారు లక్ష రూపాయల వరకూ పిల్లలకు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇంజనీరింగు, మెడికల్ కాలేజీలలో ఫీజులు కేవలం రూ.30,000, రూ.40,000లు వసూలు చేస్తున్నారు. ఇందులో పిల్లల అడ్మిషన్లకు సంబంధించి కూడా తండ్రి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలి. తల్లి ఎడ్యుకేట్ అయి ఉండాలి. అప్పుడే వారి పిల్లలకు స్కూళ్ళల్లో అడ్మిషన్ ఇస్తున్నారు. అంతేకాదు, ప్రైవేటు స్కూళ్ళల్లో గ్రౌండ్సు గానీ, ల్యాబ్ సౌకర్యాలు గానీ ఉండడం లేదు. గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోవడానికి మాత్రం ఓపెన్ ప్లేస్ చూపిస్తున్నారు. కానీ, ఆరు నెలలు పోయిన తరువాత అక్కడ చూసినట్లయితే మరొక పెద్ద బిల్డింగ్ కట్టేస్తున్నారు. అక్కడ ఓపెన్ ప్లేస్ ఉండడం లేదు. అసలు డిఈఓలు ఏం చేస్తున్నారు సార్. ఉన్న డిఈఓలు అయినా సక్రమంగా పని చేయాలి కదా. ఆ డిపార్టుమెంట్ అయినా పని చేయాలి కదా. ఇది ముఖ్యంగా పిల్లల భవిష్యత్తుకు సంబంధించింది. ఈ బిల్డింగ్స్‌లో ఏదన్నా ఫైర్ నార్మ్స్ అస్సలు లేవు.

ఇదే కాకుండా మొన్న గోదావరి నదిలో స్కూలు బస్సు పడిపోవడం, చాలా దారుణం. పాఠశాలల్లో ఉన్న బస్సులు చాలా చెత్త బస్సులు. అవి దాదాపు 30, 40 సంవత్సరాల నాటివి. వాటినే ఇంకా పాఠశాలల యాజమాన్యాలు ఉపయోగిస్తున్నాయి. పాఠశాలల్లో స్పోర్ట్స్, బిల్డింగ్, యాన్యువల్ డేకు ఇలా రకరకాలుగా డొనేషన్లను మాత్రం వసూలు చేస్తున్నారు కానీ, అక్కడ ఎటువంటి సౌకర్యాలు ఉండడం లేదు.

మరొక ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, బి.ఎడ్. టీచర్లు కానీ, క్వాలిఫైడ్ అయిన టీచర్లు ఆ పాఠశాలల్లో ఎవరూ లేరు. ఎందుకంటే, క్వాలిఫైడ్ టీచర్లు అయితే ఎక్కువ జీతాలు ఇవ్వాలని, డిగ్రీలు, ఇంటర్ పాసైన వారిని ఉపాధ్యాయులుగా నియమిస్తున్నారు. అక్కడ క్వాలిటీ ఎడ్యుకేషన్ లేదు.

అదేవిధంగా పాఠశాలల బస్సులను కూడా క్లీనర్స్‌తో నడిపిస్తున్నారు. ప్రొఫెషనల్ డ్రైవర్స్‌తోనూ, లైసెన్స్ ఉన్న డ్రైవర్లతో ఆ బస్సులను నడిపించడం లేదు. క్లీనర్స్‌తో నడిపించడం వలన వారికి జీతం కూడా రూ.2,000, 3,000లు ఇస్తే సరిపోతుందన్న ఉద్దేశ్యంతో బస్సులను నడిపిస్తున్నారు. సార్, ఎంతమంది పిల్లల జీవితాలతో ఈ విధంగా వారు ఆడతారు? ఖచ్చితంగా ఈ డిఈఓల ప్రవర్తన మార్చాలి, వారు చిత్తశుద్ధిగా పనిచేయవలసిన అవసరం ఉంది. పిల్లల భవిష్యత్తుతో ఆడవద్దని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు( అసెంబ్లీ ) ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు పాక్షికంకా అంగీకరించి వారి యొక్క చిత్తశుద్ధిని ప్రభుత్వంలో ఉంటూ వారు నిరూపించుకున్నారు కావున ఖచ్చితంగా వారిని అభినందిస్తున్నాను. ఈనాడు దేశంలో విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చింది. ఆ విద్యాహక్కు చట్టానికి కొన్ని నియమనిబంధనలను కూడా నిర్దేశించడం జరిగింది. ఆ నిర్దేశించిన నియమనిబంధనల ప్రకారం పాఠశాలలు పనిచేస్తున్నాయా? ఎన్ని పాఠశాలలు పనిచేస్తున్నాయి, గడచిన సంవత్సరం మీరు ఎన్ని పాఠశాలలను మంజూరు చేశారు?

జీ.ఓ.ఎం.ఎస్. నెం. 42 ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలలకు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ విధానాన్ని కూడా క్రమబద్ధీకరించినట్లు చెబుతున్నారు. అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా హైదరాబాదు నగరంలో చూసినట్లయితే కొన్ని పాఠశాలల్లో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. మధ్యతరగతి వారు గానీ, సామాన్యులు గానీ ఎవరూ వ్యత్యాసం లేకుండా, ఆ డబ్బులు గుంజే పరిస్థితి ఉంది. వారిమీద ఈ క్రమబద్ధీకరణ అప్లికబుల్‌గా ఉందా, లేదా? లేకపోతే అటువంటి వారిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకోకపోతే, సంబంధిత అధికారులమీద ఏవిధమైన చర్యలు తీసుకున్నారు?

అలాగే జిల్లాలలో ఉన్న గుర్తింపు లేనటువంటి పాఠశాలలను రద్దు చేయాలని చెప్పి, ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. ఎన్ని పాఠశాలల గుర్తింపును ఇప్పటివరకూ రద్దు చేశారు. జిల్లాస్థాయిలో ఇప్పటివరకూ అన్ని జిల్లాలలోనూ డిఈఓలు ఉన్నారా? లేక అడిషనల్ చార్జీలతో ఉన్నారా అనే విషయాలను గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఈ ప్రైవేటు విద్యారంగం మన రాష్ట్రంలోనే కాక, చాలా రాష్ట్రాలలో పెద్ద సమస్యగా మారింది. మన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో సుమారు రూ.16,000 కోట్లతో విద్యారంగాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తోంది. రెండవ ప్రయత్నం ఈ ప్రైవేటు రంగానికి హద్దూ, పద్దూ లేకుండా వాళ్ళు చేస్తున్న వసూళ్ళను ఏరకంగా మన ప్రభుత్వం నియంత్రించగలుగుతోంది? దీనిపట్ల ప్రభుత్వానికి ప్రత్యేకమైన ఆలోచన ఏమైనా ఉందా? జీవో.1.

ప్రకారం పాఠశాలలు వసూలు చేసే మొత్తంలో కేవలం 5 శాతం మాత్రమే వారు సేవింగ్స్‌గా వాడుకోవచ్చు. మిగతా 95 శాతం ఏ పాఠశాలలో కానీ, ఏ కళాశాలలో కానీ వసూలు చేస్తే, దానిని వాటి అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలనే నిబంధన ఉన్నట్లు నాకు తెలిసింది. అది వాస్తవమేనా? వాస్తవమయితే దానిని ఎన్ని స్కూళ్ళల్లో పాటిస్తున్నారు. చాలామంది మాకు చెప్పేదేమిటంటే, ఈ స్కూల్‌లో వసూలు చేసిన డబ్బులతో వేరే చోట స్కూల్‌ను పెడుతున్నారు, కావున అది అభివృద్దే కదా, అది వారికి క్యాపిటల్ గెయినే అవుతుందంటున్నారు. కావున ఏ స్కూల్‌లో అయితే ఆ సొమ్మును వసూలు చేశారో, దానిని అక్కడే పెట్టాలనే నిబంధన ఉంది, వాటిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

రెండవ అంశం ఈ ప్రైవేటు రంగంలో ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారనేది ఏమైనా అంచనా ఉందా? ఉంటే, ఏ రకంగా దానిని అరికడతారు. మా మిత్రులు ప్రభాకర్ గారు కొన్ని స్కూళ్ళల్లో సుమారు లక్ష రూపాయల వరకూ ఫీజు అన్నారు. కానీ, నాకు తెలిసిన స్కూల్‌లో మూడు లక్షల ఫీజు, రూ.35,000లు ట్రాన్స్‌పోర్టేషన్ ఫీజు, ఇక మిగిలిన ఫీజు రూ. 40,000ల దాకా ఉంది. ఇవన్నీ కలుపుకుని సుమారు నాలుగు లక్షల రూపాయల వరకూ ఈ స్కూళ్ళల్లో ఫీజులు నడుస్తున్నాయి.

*మ.12.30*

ఒక స్కూలు, ఈ మధ్యన ఒక కోటీ ముప్పై ఐదు లక్షల ఆదాయం పన్ను కట్టింది. ఆ ఆధారాలు కూడా మన దగ్గర ఉన్నాయి. ఎన్ని లక్షల కోట్లు వసూలు చేస్తున్నారు. దానిని ఏ రకంగా అరికట్టగలం. ఎందుకంటే ప్రభుత్వం చాలా కాలం నుంచీ ప్రయత్నం చేస్తున్నట్టుగా చెపుతున్నారు. కానీ ఇది జరగడంలేదు. కాబట్టి పకడ్బందీగా ప్లాన్ చేయాల్సి ఉంది. మీరు జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తారా, ఏ.సీ.బీ ఎంక్వయిరీ వేస్తారా, టీచర్స్ కమిటీ వేస్తారా లేదంటే హౌస్ కమిటీ వేస్తారా? ఏదైనా ఒకటి ఖచ్చితంగా వేసి దీనిని అరికట్టకుంటే జాడ్యం పెరుగుతుంది. మంత్రిగారిని దీనిపట్ల స్పందించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కెవివి. సత్యనారాయణ రాజు ( తూర్పు, పశ్చిమగోదావరి ) : అధ్యక్షా! ఈ ప్రైవేటు విద్యా సంస్థలు పర్టిక్యులర్‌గా, అప్పర్ ప్రైమరీ, ప్రైమరీ స్కూల్స్‌లో చాలా మధ్య తరగతి తల్లితండ్రులు దోపిడీకి గురి అవుతున్నారు. ఇంజనీరింగ్, మెడిసెన్, ఎంబిఏ, ఎంసిఏ, ఫార్మసీ, ప్రొఫెషనల్ స్టడీలన్నిటికీ కూడా ఫీజు రెగ్యులేషన్ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జుడీషియల్ జడ్జెస్ కమిటీ వేసి ఎక్స్‌పెండిచర్ దృష్టిలో పెట్టుకొని, ఫీజును నిర్ణయిస్తున్నారు. గౌరవ సభ్యులందరూ కూడా ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సుమారు 30,000 రూపాయల నుంచి, 3,00000 రూపాయల వరకు కూడా ప్రైవేటు స్కూళ్ళు ఫీజు రూపంలో వసూలు చేసే పరిస్థితి ఉంది. దీనిని నియంత్రించడానికి ఈ రాష్ట్రంలో ఒక జుడీషియల్ కమిటీ ఒకటి వేసి, గౌరవ సభ్యులు యాదవ రెడ్డిగారు చెప్పినట్టుగా దాని ప్రకారం అయ్యేటువంటి ఖర్చు

అంతా లెక్కలు వేసి వాటి ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలి. ప్రభుత్వం పాఠశాలలకు మొత్తం అంతా కలిపి సంవత్సరానికి దాదాపు 23,000 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తే, వీటిని నియంత్రించడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ టి.జి.వి. క్రిష్ణారెడ్డి: అధ్యక్షా! మాకు ఒక అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: ఉండండి సార్, టీచర్ ఎం.ఎల్.సీలకు ఫస్టు ప్రిఫరెన్సు, వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! ఇది చాలా పెద్ద సబ్జెక్టు. ఈ కార్పోరేటు స్కూళ్ళు మన కంట్రోల్ లో లేవు. డి.ఇ.ఓ పోయినా, ఎవరు పోయినా గేటు తీయరు. అసలు కేర్ చేయరు. దీనికి కారణం, ఒకసారి స్కూళ్ళకు గుర్తింపు(గవర్నమెంటు రికగ్నిషన్) ఇస్తే పర్మినెంటు గుర్తింపుగా తీసుకుంటున్నారు. వాళ్ళకు పని ఉండడం లేదు. వారి ఇష్టమొచ్చినట్టు స్కూళ్ళను నడుపుతున్నారు. ఒక గుర్తింపు తీసుకుని, ఆ గుర్తింపు పేరు మీద బ్రాంచెస్ పెడుతున్న మాట వాస్తవమేనా? రెండవది, విద్యా హక్కు చట్టం వచ్చిన తరువాత 25% సీట్లు ప్రభుత్వం కోరినటువంటి పిల్లలకు ఇస్తున్నదా? ఇస్తే ప్రభుత్వం ఇంతవరకు ఫీజుల రూపంలో ఎంత చెల్లించింది. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది కాబట్టి , పెద్ద పెద్ద కార్పోరేటు స్కూళ్ళు డొనేషన్లు తీసుకునే స్కూళ్ళు విద్యాహక్కు చట్టం ద్వారా కొన్ని సీట్లను కేటాయించారా.

ఒక సిలబస్ విషయానికి వస్తే మనం వెళితే చూపించే సిలబస్ వేరు, వారు చెప్పే సిలబస్ వేరు. ఇది వాస్తవమా, కాదా తేలాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే సిలబస్‌ను నిర్ణయించిందో, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అదే సిలబస్ నడవాలి. ఇంగ్లీషులో నాన్-డిటేల్స్‌ను వారు(కార్పోరేటు స్కూళ్ళు) సొంతంగా నిర్ణయించుకుని పాఠాలు చెపుతున్న మాట వాస్తవమా? కాదా? అదేవిధంగా హాలిడేస్ మన ప్రభుత్వం ప్రకటన చేస్తే, వాళ్ళు హాలిడేస్ డిక్లేర్ చేస్తారు కానీ స్కూలు నడుపుతారు. ఇది వాస్తవమా, కాదా? పరీక్షలు ప్రభుత్వం ఏ తేదీలను షెడ్యూల్ ప్రకారంగా నిర్ణయించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటిస్తారో ఆ తేదీలలోనే పరీక్షలను నిర్వహించాలి. కానీ రోజూ పరీక్షలు పెడతారు. పిల్లలపైన భారం పడుతున్నది. మిత్రులు శ్రీ యాదవ రెడ్డిగారు మూడు లక్షలకు ఒక సీటు అన్నారు. మేము మూడు లక్షలు ఇస్తాము సీటు ఇప్పిస్తారా చెప్పండి.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా! నేను జనరల్‌గా మూడు, నాలుగు లక్షలు అని చెప్పాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! మూడు,నాలుగు లక్షలకు దొరకడం లేదన్నా. మీరు చాలా వెనకటిరోజుల్లో ఉన్నారు. మూడు లక్షలకు సీటు దొరికే పరిస్థితే లేదు. ఏసి బస్సులలో ఇంటి దగ్గర పికప్ చేసుకుంటారు, డ్రాప్ చేస్తారు. ఏసీ బడులల్లో చదువు చెపుతారు. స్కూళ్ళలో అంతా ఏసీ ఉంటుంది. పుట్టుడే ఏసీలలో వాళ్ళ కతంతా ఏసీలలోనే నడుస్తుంది. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలు ఏసీలలో ఉండి, కొన్ని పాఠశాలలు నాన్– ఏసీలలో ఉండడము ఎంత వరకు సమంజసము, ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుంటుంది. ఈ కార్పోరేటు వ్యవస్థ పోవాలంటే, ఒకటవ తరగతి నుంచి, ఎనిమిదవ తరగతి వరకు అన్నీ ప్రభుత్వ ఆధీనంలోనే, పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలలోనే చదివించే విధంగా ఒక చట్టాన్ని తీసుకువచ్చే ఆలోచన ఉందా? లేదా? అప్పుడే ఈ కార్పోరేటు విద్యా సంస్థలకు ముక్కుతాడు వేయగలుగుతాము. మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు, కష్ట పడుతున్నారు నేను కాదనడం లేదు. కొన్ని సంస్కరణలు తీసుకొని వస్తేనే కార్పోరేటు విద్యా సంస్థలను నడిపించగలుగుతామని మీ ద్వారా మంత్రిగారికి తెలియ చేస్తున్నాను.

శ్రీ కె.పార్థసారథి: అధ్యక్షా! గౌరవ సభ్యులు వ్యక్త పరిచిన అభిప్రాయాలు సబబైనవి. వాటిలో చాలా విషయాలు వాస్తవాలు కూడా. . .

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: అధ్యక్షా! ఒక్క అవకాశం ఇవ్వండి అంటే, టీచర్లకు సంబంధించింది అంటున్నారు. అంటే టీచర్ ఎం.ఎల్.సీలు మిగతా విషయాలు మాట్లాడకుండా ఉంటారా? టీచర్లు అంటే ఎలా. ఎంత సేపు నుండి ఎదురు చూస్తున్నాను. అవకాశం ఇవ్వలేదు.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! టీచర్ ఎం.ఎల్.సీలను విడిగా చూడడానికి వీలులేదు. అందరూ ఎం.ఎల్.సీలే. వారికి తోక, గీక ఏమీ ఉండదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: కూర్చోండి, కూర్చోండి.

శ్రీ కె.పార్థసారథి ( పెనమలూరు ): అధ్యక్షా! గౌరవ సభ్యుల ఆవేదన చాలా సబబైనది. మద్యం విషయం మీద కాకుండా, దీని మీద పెద్ద చర్చ జరిగితే రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందని నా ఉద్దేశ్యం. దీనిమీద ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరం కూడా ఉంది. అందరూ కూడా దీనిమీద మాట్లాడవలసిన అవసరం ఉంది. దీనిమీద చర్చ జరగాలి. దీనిమీద షార్టు డిస్కషన్ కి అలౌ చేసినా మంచిదే. ఎందుకంటే పేద, మద్య తరగతి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. మన సంస్కృతి ఏమిటంటే మన జీవితం అంతా కూడా పిల్లల చుట్టూ తిరుగుతూ ఉంటుంది. వారు ఎంత పెద్ద వారు అయినా కూడా పిల్లల మీదే ఆశలు పెట్టుకుంటాము కాబట్టి, ఆ వీక్‌నెస్‌ని ఆసరాగా తీసుకొని ఈ రోజున

చాలా దోపిడీ జరుగుతుందని అందరి భావన. గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి, ప్లే గ్రౌండ్ గురించి, ఫైర్ గురించి మాట్లాడారు. ఈ ఫైర్ విషయంలో, ఫైర్ డిపార్టుమెంటు వారి సర్టిఫికెట్ వచ్చిన తరువాతనే, స్కూళ్ళు పెట్టుకోవడానికి పర్మిషను ఇస్తాము. ఒకవేళ ఫైర్ డిపార్టుమెంటు నామ్స్‌ని వయొలేట్ చేస్తే, వారు మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటారు. ప్లే గ్రౌండ్ విషయంలో, గేమ్స్‌ని డెవలప్ చేయాలి, ప్రతి స్కూల్ కి ప్లే గ్రౌండ్‌లు ఉండాలి అని గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సార్లు చెప్పారు. అంతే కాకుండా మండలాలలో కూడా ప్లేగ్రౌండులు ఉండాలి, ఐదెకరాల స్థలాన్ని ప్లే గ్రౌండ్‌లకు అలాట్ చేయాలని మా ప్రభుత్వం భావిస్తుంది.

12.40pm

గేమ్స్‌ని ఎంకరేజ్ చేయడానికి తప్పకుండా కృషి చేస్తాము. ఈ ఫీజు విషయంలో కూడా, ఫీజులను రెగ్యులేట్ చేయాలని ప్రభుత్వం అనేక మార్లు జీ.వో. లు తీసుకువస్తే, చాలా మంది అన్ని జీ.వో. ల మీద కోర్టుల కెళ్లి, కోర్టుల నుండి స్టే తీసుకువచ్చి, ప్రభుత్వం చేతులు కట్టేసినట్టు చేశారు. దాని వల్ల కొంత రెగ్యులేట్ చేయలేక పోతున్నాము. అయినా కూడా ఉన్న జీ.వో.లని దృష్టిలో పెట్టుకొని, వాటిని గనుక కరెక్టు చేస్తే, కొంత వరకు చేయడానికి అవకాశం ఉంది. గౌరవ సభ్యులు డి.ఈ.వో. లు ఉన్నారా? అని అడగారు. దురదృష్టము ఏమిటంటే, ఎడ్యుకేషన్‌లో ఉన్నన్ని లిటిగేషన్స్, ఏ డిపార్టుమెంటులో ఉండవు. ఈ ఎడ్యుకేషన్ రంగాన్ని అభివృద్ధి చేయాలి, లొసుగులన్నీ తొలగించాలి, దీన్ని స్ట్రీమ్ లైన్ చేయాలని ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కాని ప్రభుత్వం ఏమి చేయాలన్నా, దీనికి ఒక మానిటరింగ్ వ్యవస్థ కావాల్సిన అవసరం ఉంది. మా దగ్గర ఉన్న మానిటరింగ్ వ్యవస్థ ఏమిటంటే, ఎం.ఇ.వో. లు, డిప్యూటీ డి.ఈ.వో.లు. దృరదృష్టం ఏమిటంటే ఈ మూడు నియమాకాల్లో హైకోర్టు నుండి సుప్రీం కోర్టు వరకు కేసులు పెండంగ్‌లో ఉన్నాయి. ఎం.ఇ.వో. లకి లోకల్ బాడీ టీచర్స్‌కి, గవర్నమెంటు టీచర్స్‌కి మధ్య వివాదం వచ్చేసి సుప్రీం కోర్టులో పెండింగ్ ఉంది. దానిమీద ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ఏ అవకాశం లేదు. అయినా కూడా ప్రభుత్వం ఒక ప్రయత్నం చేస్తుంది, దాని గురించి తరువాత చెబుతాను. ఈ డి.ఇ.వో. లు రెండు జిల్లాలకు మాత్రమే పర్మనెంటు డి.ఇ.వో. లు ఉన్నారు. మిగతా డి.ఇ.వో. లు అంతా కూడా ఫుల్ అడిషనల్ చార్జీలో ఉన్నారు. కాని ఫుల్ అడిషనల్ చార్జీలో ఉన్నంత మాత్రానా, ప్రభుత్వ నిబంధనలని అమలు చేయలేమంటే, అది ఒప్పుకోవడానికి సాధ్యం కాదు. వారు ఫుల్ అడిషనల్ చార్జీలో ఉన్నా సరే వారు ప్రభుత్వ నిబంధనలని అమలు చేయాల్సిందే. 5 శాతం ప్రాఫిట్ మాత్రమే ఈ మేనేజ్‌మెంట్ వ్యక్తి గతంగా గాని, వాడుకోడానికి ఉంటుంది. మా దగ్గర ఒక జీ.వో. ఉంది. జీ.వో. నెం.1 లో చాలా స్పష్టంగా పేర్కొనబడింది. వారు వసూలు చేసిన దాంట్లో 5 శాతం పర్సనల్ ఇన్‌కం టు ది

మేనేజ్‌మెంటు. 15 శాతం మెయింటనెన్స్ ఆఫ్ ది ఇనిస్టిట్యూషన్స్, అంటే బిల్డింగ్ మెయింటనెన్స్ కానివ్వండి, ఎలక్ట్రిసిటి బిల్స్ కానివ్వండి, స్టేషనరీ కానివ్వండి. 15 శాతం ఇన్‌వాల్వింగ్ ఆఫ్ ఓపెనింగ్ అడిషనల్ క్లాస్ రూమ్స్ కానివ్వండి, అడిషనల్ కోర్సెస్ కానివ్వండి. 50 శాతం, టు వర్డ్స్ పేమెంట్ ఆఫ్ లెక్చరర్స్, 15 శాతం ఎంప్లాయిస్ గ్రాట్యుయిటీ కానివ్వండి, ప్రావిడెంట్ ఫండ్ కానివ్వండి. ఇలా, ఏవిధంగా ఖర్చు పెట్టారనేది చాలా పక్కాగా నిర్దేశించబడింది. దీనిని ఇంప్లిమెంట్ చేయడంలో, పూర్తిగా అధికార లోపము కానివ్వండి, ఏదైనా కానివ్వండి. దీని మీద గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ జీ.వో. మీద చాలా మంది ఆందోళన చేయడం మూలానే, దాని మీద ఇంకో కొత్త జీ.వో.ను తీసుకురావడం జరిగింది. అది జీ.వో. నెం .91.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఈ జీ.వో. లు 90 శాతం ఇంప్లిమెంట్ చేయడం లేదు.

శ్రీ కె. పార్థ సారధి : అధ్యక్షా, ఈ జీ.వో. మీద అధికారులకి, డి.ఇ.వో. లకు గట్టి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఏ మాత్రం అలసత్వం ఉన్నా, దీనిని పరిశీలిస్తాము. ఎందుకంటే స్కూల్స్ ప్రతి సంవత్సరం ఆడిట్ రిపోర్టు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రతి స్కూల్‌లో ఒక గవర్నింగ్ బాడీ ఉండాలి, గవర్నంగ్ బాడీలో పేరెంట్స్ మరియు డిపార్ట్‌మెంటు నుంచి మేనేజ్‌మెంట్ ఉండాలి. ఈ గవర్నింగ్ బాడీ మెయింటెనెన్స్ చేయాలి.

శ్రీ ఎం. సుధాకర్ బాబు : కమిటీ లో ఎవరెవరు ఉండాలి?

శ్రీ కె. పార్థ సారధి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మోహన్ రెడ్డి గారు అడిగినట్టు, గవర్నమెంటు నుండి 25 శాతం ప్రభుత్వం కోరిన సీట్లు ఇస్తుందా? అని అడిగారు. దీనికి సంబంధించి, ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో జీ.వో. నెం.42 వెలువరించింది. దానిలో ఫీ స్ట్రక్చర్ గురించి పూర్తి డిటైల్డ్‌గా ఉంది. దీని మీద కూడా కోర్టుకెళ్లి స్టేలు తీసుకురావడం జరిగింది. అందుగురించి 25 శాతం వారు సీట్లు తీసుకుంటే, వారికి అదే ఫీజు ఇవ్వాలి కాబట్టి, కోర్టు కేసుల మూలంగా అది కూడా పెండింగ్ ఉండడం జరిగింది. ఈ హాలిడే డిక్లేర్స్, హాలిడే డిక్లేర్ చేసి స్కూల్స్ నడపడం కానివ్వండి, లేకపోతే సిలబస్ కానివ్వండి. దీనికి ప్రత్యేకంగా నిబంధనలు ఉన్నాయి. ఒకవేళ ప్రైవేటు స్కూల్స్ నిబంధనలను ఏమన్నా అతిక్రమించి ఉంటే, వాటికి వెంటనే రికగ్నేషన్ క్యాన్సిల్ చేసి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. దీని మీద జుడీషియల్ కమిటీ గురించి అడిగారు, తప్పకుండా జుడీషియల్ కమిటీ వేయడానికి పరిశీలన చేస్తాము. ఎందుకంటే లక్షలాది మంది, మిడిల్ క్లాస్ పేరెంట్స్ ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందికి గురవుతున్న మాట వాస్తవం. నేను ఇక్కడ అనౌన్సు చేయలేను. ఎందుకంటే మా గౌరవ ముఖ్యమంత్రి గారితోటి మరియు మా మంత్రులతో సంప్రదించి ఆలోచన చేస్తాము. రెండవది, లీగల్ గా జుడీషియల్ కమిటీ వేయడానికి ఎంత వరకు సాధ్యం అనేది ఆలోచించాలి. ఈ రెండింటిని పరిశీలించి, జుడిషయల్ కమిటీ వేయడానికి వీలు ఉంటే, తప్పకుండా వేస్తాము.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ః ఈ రెండింటి పైనా స్టేకి వెళ్లడానికి అవకాశం ఉంది కదా? కోర్టుకు వెళ్లి ప్రతి జీ.వో. ను చాలెంజ్ చేస్తున్నారు. అందుగురించే, హౌజ్ కమిటీ వేయండి అని అడుగుతున్నాము.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : అధ్యక్షా, Minister has positively inclined. ఆల్‌రడీ దీనికొక కమిటీ ఉన్నట్లుగా మంత్రిగారు చెప్పడం జరిగింది. You have expressed your inclination. ఈ విషయంలో హౌజ్ కమిటీ వేయడానికి ఒప్పుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎందుకంటే రకరకాల గవర్నమెంటు ఆర్డర్స్ మీరు ఇష్యూ చేశారు. ప్రతి దానికి స్టేకి వెళ్లారని చెబుతున్నారు. Government is a mighty structure. ప్రభుత్వమే దీనిని రెగ్యులేట్ చేయడానికి హెజిటేట్ చేసి ఈ విషయంలో ఏమి చేయలేమని చేతులు ఎత్తేస్తే ఇక రిలీఫ్ ఎట్లా సర్. ఈ కార్పోరేట్ విద్యా సంస్థలు లక్షలాది రూపాయలను విద్యార్థులనుంచి కలెక్ట్ చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థి నుంచి ఇంటర్‌మీడియట్ చదువు కోసం రూ. 6 లక్షలు, ఎల్.కె.జి. కోసం రూ. 5 లక్షలు డొనేషన్‌గా తీసుకుంటూ ప్రజల దగ్గర నుంచి సొమ్మును దోచుకుంటున్నారు.

శ్రీ కె.పార్థసారథి : అధ్యక్షా, ప్రభుత్వం ఎక్కడా చేతులు ఎత్తేయలేదు. కోర్టు కేసులున్నాయి కాబట్టి ప్రభుత్వం ముందుకు వెళ్లడానికి కొంత వరకు ఆలస్యం అవుతుంది.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, విద్యాశాఖలో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారం అకోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటామనే మంత్రిగారి ముఖ్య ఉద్దేశ్యాన్ని అభినందిస్తూ, విద్యను గురించి చర్చించడానికి ఇంతమంది ఎందుకు శ్రద్ధ చూపిస్తున్నారంటే, ప్రస్తుతం ఉన్న విద్యా విధానాల వల్ల ప్రజలకు ప్రయోజనం జరగడం లేదు కాబట్టి విద్యాశాఖ గురించి సభలో చర్చకు వచ్చినపుడు ప్రతి సభ్యుడు మాట్లాడడానికి శ్రద్ధ చూపిస్తున్నారు. రెండు మూడు విషయాలలో మంత్రిగారు శ్రద్ధ చూపినట్లయితే ఈ విద్యా శాఖలో ఉన్నటువంటి ఈ సమస్యలన్నింటినీ పరిష్కారం చేయవచ్చు. ఒకటి, జిల్లాల వారీగా వారు తేదీలు యిచ్చి ఆ జిల్లాలలో ఉన్నటువంటి ఎమ్.ఎల్.సిలను అందరినీ పిలిచి వారి వారి అభిప్రాయాలను తెలియచేసుకున్నట్లయితే ఏ జిల్లాలో ఏ సమస్య ఉంది, ఏ పాఠశాలలో ఏ సమస్య ఉంది, ఏ విధంగా దీని పరిష్కార మార్గం అనేది కూడా ఎమ్.ఎల్.సిలు ప్రత్యేకంగా వారి వారి అభిప్రాయాలను ఇవ్వగలుగుతారు. యిచ్చినదానిని బట్టి వారు చర్య తీసుకోడానికి మంచి అవకాశం కలుగుతుంది. రెండవ విషయం, సభ్యులు శ్రీ మోహన్‌రెడ్డిగారు చెప్పిన ట్లు, మనం చూడవలసింది ప్రాథమిక విద్య. ప్రాథమిక విద్యలో కార్పోరేట్ విద్య అనే అంశాన్ని తొలగించడానికి మార్గాలు ఏమిటి అనేది మంత్రిగారు మిగతా వాళ్ల ద్వారా తెలుసుకుని దానికి తగినటువంటి చట్టాన్ని మనం తీసుకురాగలమా? తీసుకురాగలగినట్లయితే, ఒక వేళ హౌజ్ కమిటీ ద్వారా చేయగలమా లేక ఏ విధమైన రూలు గాని చట్టం గాని ఏర్పరచాలా? ఇవి చేయకపోయినట్లయితే ప్రభుత్వం యిప్పుడు

నడుపుతున్నటువంటి ప్రాథమిక పాఠశాలలన్నింటిలో కూడా అసలు టీచర్లు ఒక్కొక్కసారి ఉండరు. టీచర్లు ఉన్న చోట విద్యార్థులు ఉండరు. విద్యార్థులున్నచోట టీచర్లు లేరు. మూడవ విషయం, హాబిటేషన్ స్కూళ్లు. నేను ఈ విషయం గురించి చాలా సార్లు ప్రస్తావించాను. ఈ అస్కూళ్లు గురించి ఏమైనా శ్రద్ధ తీసుకునేటటువంటి మార్గాన్ని విద్యాశాఖామాత్యులు ఆలోచిస్తారా?

12.50pm

హౌజ్ కమిటీ వేస్తే అన్ని విషయాలు సర్దుకుంటాయి కాబట్టి ఈ నాలుగు విషయాల మీద మంత్రిగారు శ్రద్ధ వహిస్తే దీన్ని సాల్వ్ చేయడానికి మార్గం సుగమం అవుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యం.యస్.ప్రభాకరరావుః అధ్యక్షా, హౌస్ కమిటీ వేయడానికి కొంచెం టైము పడుతుంది. స్కూల్స్‌పైన సెల్ టవర్స్ పెట్టారు, వీటి వల్ల రేడియేషన్ వచ్చి అమాయకులైన చిన్న పిల్లల బ్రెయిన్‌కు అఫెక్ట్ అవుతోంది. ఇది లీగల్‌గా ప్రూవ్ అయింది. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ వాళ్లు లీగల్‌గా ప్రూవ్ చేశారు. ఈ టవర్స్ మూలంగా చిన్న పిల్లల టెండర్ బ్రెయిన్‌పై రేడియేషన్ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. కాబట్టి ఆవిధంగా సెల్ టవర్స్ వున్న స్కూల్స్‌ను గుర్తించి, వాటిని అక్కడి నుంచి తొలగించడానికి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

రెండు – హైవేస్ మీద స్కూల్స్ వున్నాయి. స్కూల్ పిల్లలు మెయిన్ గేటు నుంచి స్టెప్ వేయగానో ఏ లారో లేక మరొక వాహనమో వచ్చి యాక్సిడెంట్ జరిగి, చిన్న పిల్లల ప్రాణాలు తీసిన సంఘటలను మనం చూశాం . అలాంటి వాటికి సంబంధించి కూడా చర్యలు తీసుకోవాలి. These are all issues to be addressed properly. House Committee వేయడానికి ప్రయత్నం చేయండి. పది రోజుల లోపల స్కూల్స్‌పైన వున్న సెల్ టవర్స్‌ను గుర్తించి వాటిని తొలగించడానికి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, ప్రకాశం జిల్లా, అద్దంకి లో ఒక కార్పోరేటు పాఠశాలను పెడితే అక్కడ వున్న ప్రజలు – హైకోర్టుకు వెళ్లి ఇది చట్ట విరుద్ధంగా పెట్టారని కేసు వేశారు. ఆ స్కూలును మూసేయమని హైకోర్టు తీర్పునిచ్చింది. ఈరోజు వరకు ఆ జడ్జిమెంటు అమలైందా? లీగ ల్‌గా చాలా సమస్యలు వస్తున్నాయన్నారు. లీగల్‌గానే హైకోర్టు ఆ పాఠశాలను మూసేయమంటే ఏమీ చేయలేక, ఏమీ చేయక దానికి దాసోహం అన్న మాట వాస్తవమా? ప్రకాశం జిల్లా డిఈఓ విషయం గురించి చెప్పండి.

రెండు– ఫీజుల నియంత్రణ విషయంలో తమిళనాడు ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది. ఆ చట్టంపై కొంతమంది హైకోర్టులో కేసు వేయడం జరిగింది. కానీ హైకోర్టు ఆ చట్టానికి కొన్ని సవరణలు చేసి, ఈ చట్టం సరైనదే, దీన్ని అమలు చేయమని జడ్జిమెంటు ఇచ్చింది. ఆ చట్టాన్ని తెప్పించుకుని విష యాలు తెలుసుకుని, అటువంటి చట్టాన్ని మీరు కూడా ఆంధ్రప్రదేశ్‌లో చేయవచ్చు. కోర్టుల మీద పెట్టి కార్పోరేటు వాళ్లకు తాయిలాలు ఇవ్వడం మంచి పద్ధతి కాదు.

మూడు – సభా సంఘాన్ని ఖచ్చితంగా వేయండి, వేసి జిల్లాల వారీగా తిరుగుదాం . ఎక్కడె క్కడ ఎటువంటి పరిస్థితులున్నాయో కనీసం అధ్యయనం చేద్దాం . మనమంతా ఒక చోట కూర్చుని మాట్లాడుకునే ప్రయత్నం చేద్దాం . మీరు బలమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయకుండా, నెయిబర్‌హుడ్ మరియు హేబిటేషన్ స్కూల్స్ ప్రాథమిక విద్యారంగంలో పెట్టకుండా , వాటిని ఈరోజు ప్రజల యాస్పిరేషన్స్‌కు తగినట్లుగా చేయకుండా, అందమైన, అన్ని హంగుల గల గవర్నమెంటు స్కూల్స్ పెట్టకుండా కార్పోరేటు స్కూల్స్‌ను అదుపు చేయడమన్నది అసాధ్యమైన విషయం . మద్యం వ్యాపారాన్ని మీరు అదుపు చేయగలరేమో గానీ విద్యా వ్యాపారాన్ని మీరు మాత్రం అదుపు చేయలేరు, మీరంటే మనమంతా కలిసి అదుపు చేయలేని పరిస్థితి వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఈ కార్పోరేటు కళాశాల వాళ్లు ఒక సిటీలో ఒక జూనియర్ కాలేజీ పెట్టడానికి ఒక్క పర్మిషన్ మాత్రమే తీసుకుంటారు. ఆ సిటీలో వుండే 30 బిల్డింగులను అద్దెకు తీసుకుని ఒక్క పర్మిషన్‌తోటే 30 బ్రాంచీలు పెడతారు. అదే సిటీలో 30 బ్రాంచీలకు 30 పర్మిషన్స్ వుండవు, ఒక్క పర్మిషనే ఉంటుంది. రెసిడెన్షియల్ స్కూల్స్ అంటున్నారు, అంటే ఆస్కూల్‌కు హాస్టల్ ఎటాచ్డ్‌గా వుండాలి. హాస్టల్ ఆ స్కూల్‌కు ఎటాచ్డ్‌గా వుండదు . అపార్ట్‌మెంట్స్ కోసం కట్టిన బిల్డింగులను తీసుకుని నడుపుతున్నారు. ఏవైతే రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని నిర్మించబడిన బిల్డింగులు వుంటాయో వాటికి సంబంధించి కన్‌వర్షన్ తీసుకోకుండానే వాడుకుంటున్నారు. ఎడ్యుకేషన్ అంటే ఆ బిల్డింగుకు కమర్షి యల్ పర్మిషన్ వుండాలి. కన్‌వర్షన్ లేకుండా రెసిడెన్షియల్ బిల్డింగులను తీసుకుని వాటిల్లోనే స్కూల్స్ పెట్టే పరిస్థితి వుంది. వాటిపై మున్సిపాలిటీలు ఏవిధమైన శ్రద్ధ చూపించడం లేదు. వాటికి ఎటాచ్డ్‌గా హాస్టల్స్ ఉండడం లేదు, హాస్టల్ ఎక్కడో మరొక చోట ఉంటుంది. ఆ హాస్టల్స్‌కు నేను ఒకసారి వెళ్లడం జరి గింది. ఎంత దారుణంగా వుందంటే అక్కడ – వెయ్యి మంది స్టూడెంట్స్ వుంటే రెండు లేదా మూడు టాయిలెట్స్ మాత్రమే వున్నాయి. మరొకసారి ఆడపిల్లల హాస్టల్‌కు వెళ్లాను. అక్కడా దారుణమైన వ్యవ హారం, వారికి సరైన సదుపాయాలు లేవు. ఏదో ఒక Euphoria, అక్కడ ఏదో జరుగుతుంది, అక్కడ ఏదో ఉంటుందని.

సార్, ఒక జూనియర్ కాలేజీకి సంబంధించి స్ట్రెంగ్త్ ఉంది, అడిషనల్‌గా ఒక సెక్షన్‌కు పర్మిషన్ ఇవ్వండని ఇంటర్మీడియేట్ బోర్డుకు దరఖాస్తు పెట్టుకుంటే దానికి 36సంజాయిషీలు అడుగుతారు. కానీ వీళ్లకు మాత్రం పర్మిషన్ వుండదు, వాళ్లకు ఎన్ని సెక్షన్స్‌కు అనుమతినిచ్చారో తెలియదు, ఎన్ని సెక్షన్లు నడుపుతున్నారో తెలియదు. ఎన్ని కాలేజీలకు ఇంటర్మీడియేట్ బోర్డు వాళ్లు పర్మిషన్ ఇచ్చారు? ఎన్ని సెక్షన్స్ నడుపుతున్నారు, ఎన్ని సెక్షన్లలో ఎంతమంది స్టూడెంట్స్ వుంటున్నారు? ఎక్కడైనా చెక్ చేసే విధానం వుందా? ఏమీ లేని పరిస్థితి ఈరోజు వుంది.

అధ్యక్షా, ఈ స్కూల్స్‌ల్లో ఆంధ్రప్రదేశ్ సిలబస్‌కు వాళ్ల సిలబస్‌కు సంబంధం లేదు. అదొక parallel government. వాళ్లకు ఇష్టమొచ్చిన సిలబస్‌ను వాళ్లే ఫ్రేమ్ చేసుకుంటున్నారు. వాళ్ల సిలబస్ తోటే పరీక్షలు పెట్టుకుంటున్నారు. మన యస్‌సిఇఆర్‌టి, యన్‌సిఇఆర్‌టి, స్టేట్ గవర్నమెంటు సిలబస్‌తో వారికి ఏవిధమైన సంబంధం వుండే పరిస్థితి లేదు. వాళ్ల టైమింగ్స్ కూడా వేరుగా వుంటాయి. అక్కడ టీచర్స్ క్వాలిఫైడో కాదో తెలియదు. బిఏ పాసైన వారిని, బియస్సీ పాసైన వారిని పెడతారు. ఒక చదువుకున్న నిరుద్యోగ యువకుడు చిన్న స్కూల్ పెట్టుకున్నాంటే 33 కండిషన్స్ పెడతారు, మీకు బిఇడి పాసైన వాళ్లున్నారా, యస్‌జిటి లున్నారా అంటూ పర్మిషన్ ఇవ్వడానికి నానా బాధలు పెడుతున్నాం . కాబట్టి వీటిన్నింటి మీద విచారణ చేయడానికి మీ ప్రభుత్వ యంత్రాంగం చాలదు, మీరేదో జుడీషియల్ ఎంక్వైరీ అన్నారు, అది కూడా అవదు. విద్యారంగంలో నిష్ణాతులైన వారు, విద్యా వ్యాప్తి కోసం కమిట్ మెంటుతో వున్న వాళ్లు కౌన్సిల్‌లో ఉన్నారు కాబట్టి వారితో ఒక హౌస్ కమిటీ వేయమని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారధిః అధ్యక్షా, వాస్తవానికి క్వశ్చన్ ఫీజులకు సంబంధించింది, అయితే గౌరవ సభ్యులు మొత్తం విద్యా రంగం గురించి మాట్లాడారు. అయినా కూడా సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాం . టీచర్స్ క్వాలిఫికేషన్స్ గురించి యల్‌ఓపి గారు మాట్లాడారు. Right to Education Act వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో ఎవరైనా కూడా టీచర్ వృత్తిలోకి రావాలనుకుంటే కంపల్సరీగా టెట్ పాస్ కావలసిందే. కంపల్సరీగా డిఇడి, బిఇడి చేసిన వాళ్లే టీచర్ వృత్తికి అర్హులు . ఈ ప్రభుత్వం కమిట్‌మెంటుతో చేస్తోంది. ఎక్కడైనా మీదృష్టికి వస్తే దాన్ని రాతపూర్వకంగా మాకు తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం, తీసుకున్న చర్యల గురించి వారికి వివరిస్తామని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను.

1.00pm

ఒకటే పర్మిషన్ తీసుకుని డిఫరెంట్ బ్రాంచెస్ పెట్టుకోవడానికి ఎటువంటి అవకాశమూ లేదు. ఒకవేళ అటువంటి స్కూల్స్ ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి. వెంటనే మూయించే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః  అది తెలుసుకోవడం కోసం మేము ఊరూరా తిరగలేము. అందుకే హౌజ్ కమిటీ వేయమని అడుగుతున్నాము.  అప్పుడు అధ్యయనం చేయడానికి వీలవుతుంది.  ప్రతి దానికి కంప్లైంట్ ఇవ్వమంటే  ఎలా కుదురుతుంది.  మేము వెళ్లి అందరినీ అడుగుతామా సార్?

శ్రీ కె. పార్థసారథి ః  తప్పకుండా జిల్లా అధికారులకు ఉత్తర్వులిచ్చి, వారి వారి పరిధిలో ఎక్కడెక్కడ ఇటువంటి స్కూల్స్ ఉన్నాయో, వాటిపై ఒక రిపోర్టు తెప్పించుకుని,  వెంటనే సభ్యులకు దానిపై తీసుకున్న చర్యలను వివరిస్తామని మనవి చేస్తున్నాను.  కృష్ణారెడ్డిగారు చెప్పినట్లు జిల్లావారీగా అధికారులను పిలిచి,  శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను అక్కడికక్కడ పరిష్కారమయ్యేలా  చూస్తాము.  ప్రాథమిక విద్యను ప్రైవేటు రంగం నుండి తొలగించాలనే డిమాండ్‌ను మోహన్ రెడ్డిగారు, కృష్ణారెడ్డిగారు  చేశారు.  దీనియొక్క సాధ్యాసాధ్యాలను legal implicationsను కూడా  పరిశీలించి I will get back to the House.  టీచర్లు లేరని సభ్యులు అంటున్నారు.  ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు లేరు అనే సమస్య లేకుండా వేలాది మంది  టీచర్లను నియమిస్తున్నాము.  గత సంవత్సరమే 50వేలమంది టీచర్లను నియమించడం జరిగింది.  ప్రస్తుతం 20, 30 వేలమంది టీచర్లను డి.యస్సీ ద్వారా ఇస్తున్నాము.  రాబోయే  సంవత్సరం కూడా మరిన్ని పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది. కాబట్టి, ఎక్కడా టీచర్లు లేరనే సమస్య లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి స్కూలుకు రెండు రూములను శాంక్షన్ చేయాలంటే కష్టసాధ్యంగా ఉండేది. కేవలం జీతాలకు తప్పితే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు  నిధులు ఉండేవి కాదు.  కానీ, మా ప్రభుత్వంలో ఇందుకు సంబంధించి within the shortest time మేము  మంజూరు చేయడమే కాకుండా,  వాటిని గ్రౌండ్ చేయడం జరుగుతుంది. ప్రైమరీ ఎడ్యుకేషన్ క్రింద దాదాపు  30, 40 వేల రూములు కట్టడం జరుగుతోంది.  ప్రభుత్వ పాఠశాలల్లో 6 గదులు ఒక యూనిట్‌కింద ఇప్పటికే 2వేల స్కూల్స్‌లో కట్టడం జరిగింది. ఇంకా మూడువేల అయిదు వందల పాఠశాలలకు మంజూరు చేయడం జరిగింది.  కిచెన్ షెడ్స్, టాయిలెట్స్ కూడా మంజూరు చేయడం జరుగుతుంది.  ప్రకాశం  జిల్లా గురించి కొంతమంది సభ్యులు చెప్పారు.  నా దృష్టిలో లేదు.  నేను తప్పకుండా వెంటనే తెప్పించుకుని చూస్తాను. అటువంటి జడ్జిమెంట్ ఉంటే నేను  వెంటనే మూయించడానికి చర్యలు తీసుకుంటానని మనవి చేస్తున్నాను.  Cell towers గురించి సభ్యులు శ్రీ ప్రభాకర్‌గారు చెప్పారు.  వైద్య పరంగా పిల్లలకు సమస్య వచ్చే అవకాశం ఉంటే వాటిని వెంటనే మూయించడానికి చర్యలు తీసుకుంటాము.

(సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు, శ్రీ నారదాసు లక్ష్మణరావు తదితరులవైపు నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః దీనిపై ఒక అర్ధగంట చర్చ పెట్టుకుని మాట్లాడుకుందాము.

శ్రీ కె. పార్థసారధిః తమిళనాడులో ఫీజులకు సంబంధించి ఒక పాలసీ ఉందని గౌరవ సభ్యులు చెప్పారు. మేము దానిని అధ్యయనం చేయమని ఇప్పటికే మా అధికారులకు చెప్పడం జరిగింది. కానీ, నాకున్న సమాచారం ప్రకారం అది కూడా కోర్టు లిటిగేషన్‌లో ఉంది. రిటైర్డ్ జడ్జితో ఒక కమిటీ వేశారని కూడా సభ్యులు చెప్పారు. తప్పకుండా ఆ పాలసీని తెప్పించి మన రాష్ట్రంలో కూడా లీగల్‌గా సమస్యలు లేకపోతే అమలు చేయడానికి మాకెటువంటి భేషజం లేదని మనవి చేస్తున్నాను. ఇంతమంది శాసన మండలి సభ్యులు అడుగుతున్నారు కాబట్టి, ఒక అరగంట గానీ దీనిపై చర్చించడానికి మీరు అనుమతిస్తే మా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః మనం తరువాత దీనిపై మాట్లాడుకుందాము. మంత్రిగారూ! దీనిపై మీరు జిల్లా వారీగా సమాచారం తెప్పించుకుని సభ్యులకు సమాధానం చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః దీనిపై సభా సంఘాన్ని కోరాము. కానీ, మంత్రిగారు ఏమీ చెప్పలేదు.

శ్రీ కె. పార్థ సారధిః అధ్యక్షా, జ్యూడీషియల్ కమిటీ అన్నారు, హైపవర్ కమిటీ అన్నారు. ఎలాగూ ప్రభుత్వం చర్చకు ముందుకు వచ్చింది కాబట్టి డిస్కషన్ అయిన తరువాత ఏం చేయ్యాలో అప్పుడు నిర్ణయం తీసుకుందాము.

(ప్రతిపక్ష సభ్యుల వైపు నుండి అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఇది చాలా సీరియస్ ఇష్యూ. సభ్యులందరూ చాలా ఆవేదనతో మాట్లాడారు. మంత్రిగారు కూడా ఆవేదనతో అంగీకారం తెలియచేశారు. చాలా సంతోషం. కానీ, ప్రశ్న మాత్రం అనేక కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న విషయం వాస్తవమేనా అంటే – లేదండీ అని చెప్పారు.

శ్రీ కె. పార్థసారధి ః పాక్షికంగా ఉందని చెప్పాను కదా! ఇంత ముందుకు వచ్చి చెప్పాము కదా!

శ్రీ చేరుపల్లి సీతారాములు ః కార్పొరేట్ సంస్థలకూ, మన అధికార యంత్రాంగానికి ఎంత బలమైన సంబంధం ఉన్నదో దీనిని బట్టి అర్థమవుతోంది. అందుకని ఒక హౌజ్ కమిటీ వేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. హౌజ్ కమిటీ వేయకపోతే సమస్య పరిష్కారం కాదు.

శ్రీ పాలడుగు వెంకట్రావు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మొత్తం ఈ సభ యొక్క అభిప్రాయం తమకు, ప్రభుత్వానికి తెలిసింది. అంటే మన విద్యావ్యవస్థ ప్రైవేటు వారి చేతుల్లో ఉంది. పేదవారు విద్యకు దూరమైపోతున్నారని అర్థమవుతోంది. మొన్న సైన్స్ కాంగ్రెస్‌లో మన ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ గారు అమాట్లాడుతూ మొత్తం భారతదేశ విద్యావిధానం గురించి మాట్లాడుతూ, మనం పదవ స్థానం కంటే వెనక చైనాను దాటి ఉన్నాము కాబట్టి ఈ విధానాన్ని మార్చుకోకపోతే ఉపయోగం ఉండదని అన్నారు. అధ్యక్షా, ప్రైవేటువారు ఎలిమెంటరీ పాఠశాలలు పెట్టుకోండి. ప్రైవేటు ఎలిమెంటరీ పాఠశాలల్లోని పిల్లలనే ప్రైవేటు రంగంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వంటి చదువుకు తీసుకోండి తప్ప, మొత్తం క్రింద గ్రౌండ్ వదిలేయడం భావ్యం కాదు. రైట్ టు ఎడ్యుకేషన్ దానితో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్ లెవల్ నుండి ప్రైవేటు విద్యా రంగం వారు దోచుకుంటాము అనేటటువంటి ధోరణి మంచిది కాదు. దానిని ప్రభుత్వం అవాయిడ్ చేయగలరా? ప్రభుత్వ స్కూళ్ల నుండి కాకుండా ప్రైవేటు స్కూళ్లు వారికి క్రింద లెవల్లో వాళ్లకు కూడా ఫ్రీ ఎడ్యుకేషన్ ఇచ్చి కావాలంటే పదవ తరగతి నుండి ఫీజు వసూలు చేసుకోండి. ఆ బాధ్యత మీరు రైట్ టు ఎడ్యుకేషన్‌లో చేయగలుగుతారే తప్ప ఫ్రీ ఎడ్యుకేషన్ పేరుతో ప్రైవేటు వారే మొత్తం దోచుకుంటుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూడడం కరక్ట్ కాదు. మంత్రిగారికి అన్నీ తెలుసు. ఆయనకు తెలియకుండా ఏదీ లేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మేము చదువుకునేటప్పుడు - "చదువుకున్నాము‘, ఇప్పుడు "చదువుకొందాము‘ అనే దగ్గరకు వచ్చింది. ఎంత ఎక్కువ పెట్టుబడి పెడితే అఅంత చదువుకొంటామనే ఆలోచనకు వచ్చింది. ఇందుకు ఏ విధంగా పరిష్కరించాలనే విషయమై మంత్రిగారి యొక్క ఆవేదన సభ్యులందరమూ అర్థం చేసుకున్నాము. సభ్యులు శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం గారు ఒక అడుగు ముందుకు వెళ్లి దీనిపై ఎక్కువ చర్చ జరగాల్సిన అగత్యం ఉందని అన్నారు. అందుకు వారికి నా అభినందనలు. మరో మాట ప్రైమరీ స్టేజిలో ఏపి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల్లో పిల్లలను చదివించుకోవడానికి ట్యూషన్లు పెట్టించుకుని చదివించి అక్కడ అడ్మిషన్ తీసుకుంటున్నారు. ఇంటర్మీడియట్ తరువాత ఇంజనీరింగ్, మెడిసిన్ చదవులకోసం ప్రభుత్వ కాలేజీలలో చదివిస్తున్నారు. నంబర్ వన్ రాంకర్ ఉస్మానియా కాలేజీలో చదువుతున్నాడు. ప్రభుత్వరంగంలో ప్రైమరీ స్టేజిలో ఉండి, ఇక్కడ ప్రొఫెషనల్ కాలేజీల్లో కూడా ప్రాధాన్యత నిస్తున్నారు. మధ్యలో అమ్ముడవుతుంది. మనదగ్గర క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారు. పక్కా బిల్డింగ్స్ ఉన్నాయి. మంచి మౌలిక వసతులు ఉన్నాయి. అయినా కూడా, టీచర్లు, లెజిస్లేటర్లు కూడా తమ బిడ్డలను కార్పొరేట్ స్కూళ్లల్లో చదివిస్తున్నారు. దీనికి బలమైన కారణమేమిటి?

మ. 1.10

దీనిని నిషేదించడానికి నాలుగు మాటలు మాట్లాడుదామనుకుంటున్నాను. ఎనిమిదవ తరగతి వరకూ చదువు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉండే విధంగా చట్టం చేయాలనీ, అపుడే పిల్లలంతా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, సభ్యులు మోహన్ రెడ్డిగారు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తూ, దానిని పదవ తరగతి వరకూ ఆ చట్టంలో పెంచవలసిందిగా కోరుతున్నాను. ప్రయివేటు స్కూళ్లకు అవకాశం లేని విధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. నా సలహా నేను చెబుతున్నాను. ప్రయివేటు స్కూళ్లను కంట్రోల్ చేయలేని పరిస్థితిగాని ఉంటే ఉన్న డబ్బంతా లూటీ అవుతున్న విషయాన్ని తెలియచేస్తున్నాను. స్కూలు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల, డి.ఇ.ఒ లేకపోవడం వల్ల, పటిష్టమైన చర్యలు కాదు కదా, సూపర్‌విజన్ సరిగా లేనిదానివల్ల కార్పోరేట్ స్థాయిలో ఇలాంటి అవకతవకలు జరుగుతుంటే చూస్తూ ఉన్నటువంటి వాళ్లం అవుతాం కాబట్టి వాటిపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, ఒక ప్రశ్న మీద దాదాపు గంటన్నర సేపు సభ్యులందరూ తీవ్రమైన ఆవేదనను తెలియచేయడం, తమ తమ భావనలను ప్రకటించడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం తరపున మంత్రిగారు చొరవ తీసుకోవడం జరుగుతుంది. రెండు విషయాలను క్యాటగారికల్‌గా తెలియచేయాలనుకుంటున్నాను. ఒకటి, జిల్లాల వారీగా ఉన్న శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు జిల్లా వారీగా రెవ్యూలు పెట్టుకుని, సంబంధించిన అధికారులందరితోటి ఆయా జిల్లాలకు సంబంధించినటువంటి అంశాల మీద వారు చర్చిస్తారన్నారు. అదే విధంగా, ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభించి ఈ సెషన్ లోపుగానే చేస్తే ఈ ప్రక్రియ దరిమిలా వచ్చే ఫలితాలు, వారు కూడా దృష్టిలో పెట్టుకుని వారు చేయవలసిన కార్యకలాపాలు గురించి, తీసుకోవలసిన చర్యల గురించి కూడా స్థూలంగా ఒక అవగాహన వస్తుంది. మీరు యిచ్చే అర్ధగంట చర్చ జరిగినపుడు, ప్రభుత్వం తరపున తీసుకోబోయే చర్యలు గురించి కానీ అప్పటికే ఆ రెవ్యూ మూలంగా వారి దృష్టికి వచ్చిన విషయాలపై వారు తీసుకున్న చర్చలు గురించి కూలంకషంగా సభకు, సభ్యులందరికీ తెలియచేసుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ చర్చను ఇంతటితో మనం ముగించి, మనం దానికి అవకాశం యిచ్చి, జిల్లాల వారీ రెవ్యూలు అయిన తరువాత తదుపరి చర్యల గురించి మాట్లాడుకుంటే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : (వట్టి వసంత్ కుమార్ నుద్దేశించి) షార్ట్ డిస్కషన్ గురించి చెప్పండి మంత్రిగారూ.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, ఈ రోజు లిస్ట్ ఆఫ్ బిజినెస్‌లో షార్ట్ డిస్కషన్ ఆన్ ఎక్సైజ్ పాలసీ మరియు ఎసిబి రైడ్స్ ఉంది. తమరికి తెలుసు. ఈ రోజు లోక్ సభ స్పీకర్ శ్రీమతి మీరాకుమార్ గారి గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా, ఈ అంశానికి సంబంధించిన మంత్రి యాజ్ పెర్

ప్రొటోకాల్  వారు అక్కడకు వెళ్లడం జరిగింది. శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు వారే  ఈ సబ్జెక్టును డెలిగేట్ చేయబడ్డారు. మొదటినుంచి కూడా ముఖ్యమంత్రిగారి తరపున  అసెంబ్లీలోనూ యిక్కడా కూడా వారు సభలో ఈ విషయంపై మాట్లాడడం జరిగింది. యిక్కడయితే హాఫ్ ద డిబేట్  వారు పార్టిసిపేట్ చేశారు కాబట్టి  దయచేసి దీనిని పోస్ట్‌పోన్ చేసి  వచ్చే వర్కింగ్ డేనాటికి ఈ షార్ట్ డిస్కషన్‌కు వాయిదా వేయవలసిందిగా తమను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : రైట్ సర్.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మీరు బ్రేక్ తర్వాత స్టేట్‌మెంట్ యిస్తానన్నారు. మా ఇష్యూ మీద రూలింగ్ ఏదైనా ఇస్తే అంతటితో అయిపోతుంది. ఎందుకంటే రికార్డ్ స్ట్రెయిట్‌గా ఉండాలి. ఎందుకంటే ఇది చాలా ఇంపార్టెంట్. I am waiting for your decision. మీ మీద గౌరవం ఉంది. సభ వాయిదా పడి మళ్లీ మార్చి 14 వ తేదీన ప్రారంభం అవుతుంది. ఇప్పటికే సమయం మధ్యాహ్నం ఒంటిగంట దాటిపోయింది. ఈ రోజు ఈ విషయం క్లియర్ కాకపోతే, మళ్లీ ఆ రోజు, Again I will raise this issue.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డి గారూ, కన్‌సర్న్ మంత్రిగారితో మాట్లాడిన తర్వాత చెబుతాను. ప్రస్తుతం అక్కడ శాసనసభలో హౌజ్ జరుగుతుంది కాబట్టి దానిని పరిశీలించి ఈ రోజు లేదా మార్చి 14 రోజున చెబుదాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రికార్డ్స్ స్ట్రయిట్ ఉండాలి. రూలింగ్ యివ్వండి సర్. కొన్ని మాటలు అటువైపు ఇటువైపు దొర్లినాయి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డి గారూ, నేను రికార్డ్స్ నుండి తొలగించమని చెప్పాను. రికార్డ్స్ నుండి తొలగించారు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, I am cooperating with the Chair. ఈ విషయం హౌజ్‌లో జరిగింది కాబట్టి, రికార్డ్స్ స్ట్రయిట్ ఉండాలి కాబట్టి నాగౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిన ఇష్యూ కాబట్టి ఈ అంశాన్ని మీ ముందు ఛైర్ ముందు పెట్టాను దానిని ఎలా చేస్తారో చెయ్యండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నేను రికార్డ్స్ నుండి ఆ మాటలను తొలగించమని చెప్పాను. రికార్డ్స్ నుండి వాటిని తొలగించారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారూ, మీ సలహా ఏమిటి ?

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో కూడా ఇంతకంటే పెద్ద విషయాలు సభలో జరిగినాయి. మనం వాటిని సర్దుకుని ముందుకు పోయినాము. ఇప్పుడు కూడా సర్దుకుని రికార్డ్స్ నుంచి ఆ మాటలను తొలగిస్తే సభ అంతా సవ్యంగా నడుస్తుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, నేను అడుగుతున్నది జెన్యూన్ రిక్వెస్ట్. రికార్డ్స్ ప్రకారం నాది తప్పు ఉంటే, సుధాకర్‌రెడ్డి, సభలో ఈ తప్పు మాట్లాడావని, చెప్పండి. తప్పు అటువైపు ఉంటే అది కూడా చెప్పండి. నేను రికార్డు ప్రకారం ఏముంటే ఆ విధంగా నడచుకుంటాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : (సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ) ఇది చిన్న విషయం. దీని గురించి మీరు పట్టించుకోవద్దు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, అది చిన్న విషయం కాదు. సమస్య చిన్నదా,పెద్దదా అని కాకుండా సభలో సభ్యుడియొక్క ప్రతిష్ఠను రక్షించవలసిన బాధ్యత మీపై ఉంది. ఆ గౌరవాన్ని రక్షించవలసిన బాధ్యత మీది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఈ విషయంలో ఎల్.ఓ.పి. గారు కానీ, సభ్యులు శ్రీ సుధాకర్‌రెడ్డి గారు కానీ గుర్తుంచుకోవలసింది మనమంతా కలసి సభను సజవుగా జరిగేలా చూడాలి. అది మన బాధ్యత. ఎవరు తొందర పడ్డా, దానిని ఈజీగా తీసుకోవాలి. ఈ రోజు జరిగిన ఆ మాటలను రికార్డులనుంచి తొలగించడం జరిగింది. ఇంకోసారి ఇదే విధంగా జరుగకుండా చూడండి. మీరంతా కూడా సభలో పెద్ద హృదయం చేసుకొని సభ యొక్క గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాలి. మీరు తొందరలో మాట్లాడిన ఆ మాటలు విత్‌డ్రా చేసుకుంటే సరిపోతుంది.

**పిటిషన్**

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నల్లగొండ జిల్లాలో ఉన్న అనేక ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉర్దూ టీచర్లు లేరు. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితి ఉంది. ఆ పాఠశాలల్లో తక్షణమే ఉర్దూ టీచర్ల పోస్టుల భర్తీని చేపట్టవలసినటువంటి అవసరం ఉంది. ఆ జిల్లాలో వెంటనే ఉర్దూ టీచర్ల పోస్టుల ఖాళీలను భర్తీ చేసి ఉర్దూ మీడియం చదువుతున్న విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఆ విధంగానే నాకు ఒక మెమొరాండమ్‌ను కూడా వారు యివ్వడం జరిగింది. ఆ మెమొరాండమ్‌ను కూడా తమరికి అందిస్తున్నాను. తమరు దయతో ప్రభుత్వాన్ని, ఆ మంత్రిని తగిన విధమైన చర్యలను తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని నేను కోరుతున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ గారికి పిటీషన్ అందజేశారు)

శ్రీ కె.పార్థసారథి : (లేచి నిలబడి మైకు లేకుండా) అధ్యక్షా, మంత్రిని మందలించడం ......

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : (మంత్రిని ఉద్దేశించి) ఆయన మీకు ఒక పిటిషన్ యిచ్చారు. ఆ పిటిషన్‌ను పంపిస్తాము.

శ్రీ కె.పార్థసారథి : అధ్యక్షా, శ్రీ సీతారాములు గారు మంత్రిని * అంటున్నారు. అది నాకు అర్థం కాలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ పిటిషన్‌ను మంత్రిగారి దృష్టికి తీసుకుపోయి తగిన విధమైన చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అలా మాట్లాడకుండా మంత్రిని * ఇది కేవలం భాష పొరపాటు.

శ్రీ కె.పార్థసారథి : అధ్యక్షా, ఆ "మందలించి" అనే మాటను తొలగించాలి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సీతారాములు గారూ, ఆ మాటను తొలగించండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ పిటిషన్‌ను మంత్రిగారి దృష్టికి తీసుకుపోయి తగిన విధమైన చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**<u>పిటీషన్</u>**

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, సైంటిఫిక్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సర్వీస్ ప్రయివేట్ లిమిటెడ్ అనే ఢిల్లీ సంస్థ విజయవాడ నగరంలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకుని దాదాపు అన్ని బ్యాంకులలో మరియు ఏటిఎమ్ సెంటర్లలో రిక్రూట్ చేసుకుని అక్కడ వారికి ఉద్యోగ కల్పన చేయడం జరిగింది. ఆ ఉద్యోగాలలో వారిని పని గంటలు లేకుండా వెట్టి చాకిరీ చేస్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తుంది. దాదాపు ఇది గత ఐదు సంవత్సరాలనుంచి 15 మంది సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలుగానీ పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, సౌకర్యాలు గానీ ఏమీ లేవని చెప్పి వారు పలుమార్లు యాజమాన్యంతో విన్నవించుకున్నా ఫలితం లేనటువంటి పరిస్థితులలో వారు రీజనల్ లేబర్ ఆఫీసర్ వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోగా, సక్రమంగా వారికి రావలసినటువంటి వేతనాలు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, సౌకర్యాలు కల్పించడమని జిల్లా అధికారులకు తెలియచేస్తే, ఆ జిల్లా అధికారులు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినా ఖాతరు చేయనటువంటి పరిస్థితి కనిపిస్తుంది. దానివల్ల లక్షలాది రూపాయలు ఈ 15 మంది కార్మికులు నష్టపోవడం జరిగింది. ఇప్పుడే అ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబాలు బాధలు పడుతున్నాయి. తమరు దయచేసి పిటిషన్స్ కమిటీ ద్వారా వారికి న్యాయం చేకూర్చి ఆ కార్మికులను ఆదుకోవాలని చెప్పి తమ ద్వారా కోరుతూ ఈ పిటిషన్‌ను అందజేస్తున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ గారికి అందజేశారు)

## పిటీషన్

శ్రీ ఎం. సుధాకర్ బాబు : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో అమీర్‌పేట ప్రాంతంలోని బల్కంపేటలో నేచర్ క్యూర్ హాస్పిటల్ ఉంది. అక్కడ ఉండే జూనియర్ డాక్టర్లు నిన్ననే యాజిటేషన్ కూడా చేశారు. వారు ఒక రిప్రజెంటేషన్ కూడా యిచ్చారు. గత నలభై సంవత్సంకు 30 మంది డాక్టర్లు తయారయి బయటకు వెళుతున్నారు కానీ మాకు తెలిసినంతవరకూ నేచర్ క్యూర్ హాస్పిటల్ 17 మంది డాక్టర్లే. దయచేసి వాళ్ల యాజిటేషన్‌ను ప్రభుత్వం మన్నించి వారికి ఖచ్చితంగా ఉపాధిని కల్పించాలి. మిగతా డిపార్టుమెంటు వాళ్లకు ఉద్యోగాలు బాగానే వస్తున్నాయి. ఈ నేచర్ క్యూర్ హాస్పిటల్ లో చదివిన డాక్టర్లకి ఎటువంటి ఉద్యోగావకాశాలు రావడం లేదు. వాళ్లకి సరైన డిపార్టుమెంట్లు కూడా లేవు. అక్కడ డిపార్టుమెంటు ఏర్పాటు చేయాలని వారి డిమాండు. వారు చదువుకోవాలంటే గాంధీ హాస్పటల్‌కో లేక ఉస్మానియా హాస్పిటల్‌కో వెళ్ల వలసిన అవసరం ఉంది. వారి కోసం క్రొత్త బిల్డింగ్ నిర్మించడం జరిగింది. ఆ క్రొత్త బిల్డింగ్ ఉన్నా అసలు ఉపయోగం లేకుండా ఉంది. వాళ్లకు సర్టిఫికెట్ యిచ్చేటప్పుడు కూడా నేచర్ క్యూర్ నుంచి సర్టిఫికెట్ యివ్వకుండా ఆయుష్ క్రింద సర్టిఫికెట్ యిస్తున్నారు. ఆ విషయం కూడా వారికి చాలా ఇబ్బందిగా పరిణమించింది. వాళ్లకు ఉద్యోగావకాశాలు రావాలంటే ప్రభుత్వం మూడు రీజియన్స్‌లలో ఆంధ్ర, తెలంగాణ మరియు రాయలసీమ ప్రాంతాలలో మూడు నేచర్

క్యూర్ ఆసుపత్రులు పెడితే ఉద్యోగావకాశాలు కలిగే వీలుంటుంది. అక్కడ ఉన్న వారందరూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రతను కల్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ పిటిషన్‌ను అందజేస్తున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ గారికి పిటీషన్ అందజేశారు)

మ 1.20

**అర్జీల సమర్పణ**

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, యూనివర్సిటీ టీచర్స్ అందరూ కూడా ప్రతి యూనివర్సిటీ ఎదురుగా కూర్చొని యాజిటేషన్ చేస్తున్నారు. తమరి ద్వారా నేను ఒక పిటీషన్ పంపుతున్నాను. మీరు ఉప ముఖ్యమంత్రిగారికి పంపించండి. అలాగే పిటీషన్ కమిటీకి పంపించి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా డైరెక్షన్ ఇవ్వండి.

(అర్జీని సమర్పించారు)

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned to meet at 10.00 a.m. in Wednesday the 14th March, 2012.

(Then the House adjourned at 1.22 p.m., to meet again on 14.03.2012 at 10.00 a.m.)